అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 28-06-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 132 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 12 పేజీలు | వెల : 6.50


ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము.

ఫిరాయింపులకు ఆద్యుడు కేసీఆరే

ప్రభుత్వాన్ని కూల్చుతామని రంకెలేస్తే, గాలి కొదిలేస్తామా? : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- రాహుల్ హామీ 100 శాతం పక్కా
- విద్యా శాఖకు నేను ఫుల్ టైం మంత్రిని
- నిధులకోసం ప్రధానిని కలుస్తాం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్టీ ఫిరాయింపులకు కేసీఆరే ఆద్యుడని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రభుత్వాన్ని కూల్చుతామని రంకెలేస్తే, గాలికి వదిలేస్తామా? అని ప్రశ్నించారు. పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించడం కాంగ్రెస్‌కు వెన్నెతో పెట్టిన విద్య అని అన్నారు. అనుభవజ్ఞులైన మంత్రుల సహకారంతో, అద్భుతమైన పరిపాలన ప్రజలకు అందిస్తున్నా మన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి రాజకీయ ప్రేరేపిత కేసులు తెలంగాణలో లేవన్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగిన పరిణామాలు, తమ పాలనలో ఉండవన్నారు. గురువారం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో 'వంద ఎలుకలు తిన్న పిల్లి, తీర్థయాత్రలకు పోయిందన్నట్లు' కేసీఆర్ తీరు ఉందన్నారు. ఈ విషయంలో కేసీఆర్‌కు సిగ్గుతో పాటు మతి కూడా తప్పిందన్నారు. ఇలాంటి ఫిరాయింపులకు పునాదులు వేసింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. తమ పార్టీకి చెందిన 61 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలను తీసుకున్నారని ఫైర్ అయ్యారు. చేసిన తప్పులకు క్షమించమని తొలుత అమరవీరుల స్థూపం దగ్గరకు వచ్చి కేసీఆర్ ముక్కు మూడించులు అరిగేలా నేలకు రాయాలన్నారు. 100 రోజులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మనుగడ సాగించదని కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు చెప్పారన్నారు. దానికి వంతపాడింది బీజేపీనే కదా అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చేస్తామని బీఆర్ఎస్, బీజేపీ రోడ్లపై రంకెలేస్తే, గాలికి వదిలేయాలా? అని ప్రశ్నించారు. అసెంబ్లీలో 35 శాతం ఓట్లు సాధించిన బీఆర్ఎస్, ఎంపీ ఎన్నికల్లో 16 శాతం ఓట్లకు పడిపోయిందన్నారు. 17 ఎంపీ స్థానాలు ఓడి, 8 సీట్లల్లో డిపాజిట్ కోల్పోయి, 14 స్థానాల్లో మూడో స్థానంలో నిలిచినా, కేసీఆర్‌కు ఇంకా కనువిప్పు కలగడం లేదన్నారు. బీఆర్ఎస్‌కు ఓట్లేయకపోవడం ప్రజల తప్పు అన్నట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం కాంగ్రెస్‌ను

...2లో



ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

ఆ రెండు పోస్టులకు పోచారం, ఆకునూరి మురళి



- వ్యవసాయ కమిషన్ చైర్మెన్‌గా మాజీ స్పీకర్
- విద్యా కమిషన్ చైర్మెన్‌గా మాజీ ఐఏఎస్ 2లో..
- సీఎం రేవంత్ నిర్ణయం..అధిష్టానం ఆమోదముద్ర



గోతికాడి నక్కలకు.. అనుభవంతో రిప్లై ఇచ్చారు

దాదాపు 40 ఏండ్లుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నేతలకు జీవన్ రెడ్డి అండగా ఉంటూ వస్తున్నారని సీఎం అన్నారు. అయితే ప్రభుత్వం రైతులకు చేస్తోన్న రుణమాఫీ, ఆరు గ్యారెంటీల అమలు, జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్‌లో చేరారన్నారు. ఈ జాయినింగ్ విషయంలో తమవైపు నుంచి సమన్వయం చేయడంలో లోపం, పీసీసీ నుంచి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో గందరగోళ పరిస్థితి నెలకొందన్నారు. ఈ కారణంగా జీవన్ రెడ్డి మనస్థాపం చెందారన్నారు. ఈ గందరగోళాన్ని గుర్తించిన మంత్రి శ్రీధర్‌బాబు తక్షణమే జీవన్ రెడ్డితో చర్చించి సమస్య పరిష్కారానికి చొరవ చూపారన్నారు. మరోవైపు తెలంగాణ, కాంగ్రెస్ పార్టీ పట్ల జీవన్ రెడ్డికి ఉన్న కమిట్మెంట్, అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కేసీ వేణుగోపాల్, దీపా దాస్ మున్షి ఆయనతో మాట్లాడారన్నారు. అయితే జీవన్ రెడ్డి ఇష్యూతో కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి నష్టం చేసేలా కొన్ని గోతికాడి నక్కలు ఎదురు చూశాయని విపక్ష పార్టీలపై ఫైర్ అయ్యారు. కానీ పార్టీ పట్ల ఉన్న చిత్తశుద్ధి, అనుభవంతో అలాంటి నక్కలకు జీవన్ రెడ్డి ఛాన్స్ ఇవ్వలేదన్నారు. జీవన్‌రెడ్డి గౌరవానికి భంగం కలగకుండా జగిత్యాల, కరీంనగర్ కు చెందిన పార్టీ కార్యకర్తలకు

...2లో

రాష్ట్రపతి నోటా ఎమర్జెన్సీ

అభ్యంతరం తెలిపిన విపక్షాలు

- ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ ఆప్ ఎంపీల వాకౌట్
- నీట్‌పై పార్లమెంట్‌లో లేవనెత్తనున్న ప్రతిపక్షాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగం ఆసాంతం పాత చింతకాయ పచ్చడిలానే సాగింది. నీట్, లోక్‌సభ సభ్యులకు శుభాకాంక్షలు తెలపడం వంటి ఒకట్రెండు కొత్త విషయాలు తప్ప మిగితాదంతా పాత పాటే పాడారు. గత ఐదేండ్లుగా చెప్పినవే మళ్లీ చెప్పారు. పార్లమెంట్ సమావేశాల్లో నాలుగో రోజైన గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించారు. తొలుత రాష్ట్రపతికి గజ ద్వారం వద్ద ప్రధాని మోడీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు రాజ దండంతో స్వాగతం పలికారు. అనంతరం ఆమెతో కలిసి సభ లోపలికి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ఇటీవలే లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొంది ఎంపీలుగా ప్రమాణస్వీకారం చేసిన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజల విశ్వాసాన్ని గెలిచి సభకు ఎన్నికయ్యారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయరని భావిస్తున్నట్టు చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో సభ్యులందరూ విజయవంతమవుతారని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

సీఏఏ ప్రకారం ప్రభుత్వం శరణార్థులకు పౌరసత్వం మంజూరు చేయడం ప్రారంభించిందని అన్నారు. జూలై 1 నుంచి కొత్త క్రిమినల్ చట్టాలు అమలులోకి రానున్నాయని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కించపరిచే ప్రతి ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. జమ్మూకాశ్మీర్‌పై శత్రువులు అంతర్జాతీయ వేదికలపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కానీ, ఈ ఎన్నికల్లో కాశ్మీర్ లోయలో మార్పు కనిపించిందని పేర్కొన్నారు. శత్రువుల కుట్రలకు అక్కడి ప్రజలు గట్టిగా బదులిచ్చార న్నారు. అక్కడి ప్రజలు పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొనడం విశేషం అన్నారు. పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు.

'మన దేశ ఎన్నికలు ప్రపంచంలోనే అతిపెద్దవి. సార్వత్రిక ఎన్నికలు విజయవంతంగా నిర్వహించినందుకు ఈసీకి అభినందనలు. సభ్యులంతా దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తారని ఆశిస్తున్నా. ప్రపంచమంతా భారత

...2లో



ఆందోళన చేస్తున్న ఆప్ ఎంపీలు

ప్రజాప్రస్థానం ఆగలేదు

గొప్పలక్ష్యాలతో ముందుకు సాగాల్సి ఉంది : మాజీ సీఎం కేసీఆర్


పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న గులాబీబాస్ కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో కోసం సాగుతున్న 25 ఏండ్ల ప్రజాప్రస్థానం ఇక్కడితో ఆగిపోదనీ, గొప్పలక్ష్యాలతో ముందుకు సాగాల్సి ఉందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. గురువారం గజ్వేల్‌లోని కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో ఆయన్ను ఆర్మూర్, హుజురాబాద్ నేతలు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే దాకా, కాంగ్రెస్ పాలనలో అన్నిరంగాల్లో ఆగమవుతున్న తెలంగాణను గాడిలో పెట్టేదాకా తన ప్రయాణం సాగుతుందని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గత పథకాలు అందట్లేదని ప్రజలు వాపోతున్నారన్నారు. రాష్ట్రంలో పాలన గాడితప్పిందని విమర్శించారు. కొంతమంది నాయకులు

...11లో

విద్యుత్ కమిషన్‌పై కేసీఆర్ పిటిషన్‌కు ఓకే

- విచారణకు స్వీకరించిన హైకోర్టు ధర్మాసనం.. నేడు విచారణ 2లో..

జియో రీచార్జీ బాదుడు

న్యూఢిల్లీ : ఊహించినట్లుగానే పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే రిలయన్స్ జియో రీచార్జీ ప్లాన్లను భారీగా పెంచింది. ముకేశ్ అంబానీకి చెందిన ఈ సంస్థ అట్టహాసంగా తొలుత ఉచితంగానే అపరిమిత డాటా పేరుతో మార్కెట్లోకి వచ్చింది. ఆ తర్వాత క్రమంగా మెల్లగా డబ్బులు వసూలు చేయడం ప్రారంభించింది. తాజాగా గురువారం జియో టారీఫ్ ప్లాన్స్ వ్యయాన్ని భారీగా పెంచుతూ

...11లో



18,942 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు

- మల్టీజోన్-1లో 11,177 మంది, మల్టీజోన్-2లో 7,765 మందికి ప్రమోషన్లు
- భాషాపండితులు, పీఈటీల కలసాకారం
- ముగిసిన ప్రక్రియ



వివరాలు 10లో

బీడు భూములకు గోదావరి జలాలు


వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- సీతారామ ట్రయల్ రన్‌ను ప్రారంభించిన ప్రాజెక్టు సలహాదారు పెంటారెడ్డి

నవతెలంగాణ-అశ్వాపురం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీడీ భూములకు గోదావరి జలాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అశ్వాపురం మండలంలోని భీమునిగుండం కొత్తూరు వద్ద నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ ఫేజ్ వన్ పంప్ హౌస్ వద్ద విద్యుత్ మోటర్‌ను తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో సీతారామ ప్రాజెక్టు సలహాదారులు పెంటారెడ్డి స్విచ్ ఆన్ చేసి ట్రయల్ రన్‌ను ప్రారంభించారు. దాంతో పంప్‌హౌస్‌లోని గోదావరి జలాలు కాలువలోకి పరుగులెత్తాయి. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో శ్రీరామచంద్రుడు ఆశీస్సులతో అహర్నిశలు శ్రమించి ప్రాజెక్ట్ ఏర్పాటుకు సహకరించిన అధికారులు, ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన అన్నదాతలకు ఆయన పాదాభివందనం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లోనే లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. సీతారామ ప్రాజెక్టు కాలువల ద్వారా ఏన్కూరు లింక్ కెనాల్, అదేవిధంగా వైరా లంక సాగర్ ప్రాజెక్టు ద్వారా మధ్యలో ఉన్న చెరువులన్నింటినీ నింపేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. ఏన్కూర్ మెయిన్ కెనాల్ పూర్తి చేసి

...11లో



బొలీవియాలో సైనిక కుట్రకు విఫలయత్నం!

- ఆ ప్రయత్నాలను నిర్వీర్యం చేశామని అధ్యక్షుడి ప్రకటన
- కొత్త మిలటరీ కమాండర్ నియామకం



వివరాలు 11లో

ముస్లింలపై విద్వేషపూరిత మతోన్మాద దాడుల్ని అరికట్టాలి

- నిరసనలకు సీపీఐ(ఎం) పిలుపు

వివరాలు 3లో



నవతెలంగాణ 1

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

శుక్రవారం | జూన్ 28, 2024 | www.navatelangana.com

ప్రశ్నించే తత్వాన్ని నేర్పిన సుశీలమ్మ

నవతెలంగాణ-కాశిబుగ్గ

చిన్నతనం నుంచి తన పిల్లలకు సుశీలమ్మ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని పలువురు వామపక్ష నాయకులు అన్నారు. బుధవారం ఖిలా వరంగల్ మధ్య కోటలో న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ఆరెల్లి కష్ణ మాతమూర్తి సుశీలమ్మ సంతాప సభను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు బండి కోటేశ్వరరావు, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు చంద్రన్న, సీపీఎం రాష్ట్ర నాయకుడు సారంపల్లి వాసుదేవరెడ్డి, హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, న్యూ డెమోక్రసీ నాయకులు మండల వెంకన్న, బైరబోయిన ఐలయ్య,



విజయ్‌లు సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరెల్లి కష్ణ విప్లవ విద్యార్థి ఉద్యమంలో పనిచేసే క్రమంలో పోలీసులు వారి ఇంటిపై అనేకసార్లు దాడి చేసిన సుశీలమ్మ ధైర్యంగా ఉంటూ తన కొడుకును ప్రోత్సహించేదన్నారు. విప్లవ విద్యార్థి సంఘం నాయకులకు సుశీలమ్మ సహాయ సహకారాలు అందించేదని గుర్తు చేశారు.అనంతరం ఆరెల్లి కష్ణ మాట్లాడుతూ తాను విద్యార్థి సంఘం కార్మిక సంఘం న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకునిగా ఎదగడానికి తన తల్లి అందించిన ప్రోత్సాహమేనన్నారు. కార్యక్రమంలో నాయకులు రాచర్ల బాలరాజు, మైదం పాణి, కష్ణ, హరిబాబు, సూరి, సదానందం, అప్పారావు పాల్గొన్నారు.



టెక్స్‌టైల్ పార్క్‌ను సందర్శించనున్న సీఎం

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-సంగెం

సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం వరంగల్ ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును సందర్శిస్తారని, పార్క్‌లో ఏర్పాటైన పరిశ్రమలు, మౌలికవసతుల కల్పనపై టీఎస్ఐఐసీ అధికారులతో సమీక్షించనున్నట్టు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం గీసుగొండ, సంగెం మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కును అధికారులతో కలిసి సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరిశ్రమలు, పార్క్‌కు కేటాయించిన భూముల వివరాలతో కూడిన మ్యాప్‌తో పాటు హెలిప్యాడ్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా టీఎస్ఐఐసీ అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సౌజన్య, కళావతి, మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి, శ్రీనివాస్, నాయకులు కందకట్ల నరహరి, అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రొఫెసర్ శిరంశెట్టి గౌతమికి డాక్టరేట్

నవతెలంగాణ-చెన్నరావుపేట

మండల పరిధిలోని మొగ్దుంపురం జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ శిరంశెట్టి గౌతమి డాక్టరేట్ అందుకున్న సందర్భంగా గురువారం కళాశాల ప్రిన్సిపాల్ బి జానకి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఇంప్రూవ్డ్ బీఈఆర్‌టి అల్గోరిథం ఫర్ సెంటిమెంట్ అనాలిసిస్ అంశంపై ఆమె సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్‌ను అందుకున్నట్టు తెలిపారు. వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీర్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ నాగరత్న పిహెగ్డే పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తి చేశారని చంద్రశేఖర్‌రెడ్డి, కళాశాల యాజమాన్యం గౌతమిని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ పి శ్రీనివాస్‌రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



కనకయ్యకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జామాల్‌పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకుడు జిల్లా కనకయ్య వరంగల్ హాస్పిటల్లో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతో శ్రీనివాస్‌నాయక్ వరంగల్‌లోని ఆర్‌ఓసి అధినేత డాక్టర్ రియాజ్‌పాల్‌ను కలిసి జిల్లా కనకయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కనుకయ్యకు మెరుగైన వైద్యం అందించి తొందరగా కోలుకునేలాగా చూడాలని డాక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్, నాయకులు మాందాడపు బూశయ్య ఉన్నారు.



గుడుంబా స్థావరాలపై దాడులు

ముగ్గురిపై కేసు నమోదు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని చెరువు ముందరితండా, కున్సోతు తండాల్లో ఎక్సైజ్, పోలీసు అధికారులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 36లీటర్ల నాటు సారా, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి తెలిపారు. నాటుసారా తయారీ కోసం నానబెట్టిన 1200లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐలు నరేష్‌రెడ్డి, రమేష్ చందర్, నాగయ్య, నెక్కొండ ఎస్సై మహేందర్, ఎక్సైజ్ ఎస్సై శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

ఓవర్ లోడ్ లారీలపై చర్యలు తప్పవు : ఎస్సై టీవీఆర్ సూరి

నవతెలంగాణ-మంగపేట

పరిమితికి మించి ఓవర్ లోడ్‌తో వెళ్లే ఇసుక లారీలపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై టివిఆర్ సూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగపేట పరిధిలోని ఇసుక క్వారీలలో ఇసుక అక్రమ రవాణా జరగడం లేదని, కేవలం కొంతమంది లారీ డ్రైవర్లు అత్యాశతోటి ఓవర్లోడుతో వెళ్తూ రోడ్‌ను డ్యామేజ్ చేస్తునారని అన్నారు. ములుగు ఎస్పీ ఆదేశాల మేరకు ఒక్క మంగపేట పీఎస్ పరిధిలోనే ఇప్పటి వరకు 15కేసులలో 25లారీలను సీజ్ చేసి మైనింగ్ డిపార్ట్మెంట్‌కు అప్పగించినట్టు తెలిపారు. ఇసుక వ్యాపారం చేసేవారు సరైన పద్ధతిలో వ్యాపారం చేయాలని, లారీలు ఓవర్ లోడ్‌తో వెళ్లటం వల్ల రోడ్డు డ్యామేజీ కావడంతో పాటు ప్రజా రవాణాకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఓవర్ లోడు వంటి అక్రమాలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూరి సూచించారు.

సీఎం గారూ.. ఇచ్చిన మాట నిలబెట్టుకోండి

మా ఉద్యోగాలు క్రమబద్ధీకరించండి సమగ్ర శిక్ష ఉద్యోగుల వేడుకోలు

నవతెలంగాణ-వేలేరు

పాఠశాల విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం హన్మకొండ జిల్లా పర్యటన సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు వేడుకుంటున్నారు.

2023సెప్టెంబర్ 13న ఎస్ఎస్ఏ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం హన్మకొండ ఏకశిల పార్కు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని అప్పుడు టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వందరోజుల్లో సమస్యలను పరిష్కరించి ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడు నెలలు కావస్తున్నా తమ సమస్యల పరిష్కారంలో అతిగతీ లేదని ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

పాఠశాల విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షలో హన్మకొండ జిల్లా వ్యాప్తంగా 9విభాగాల్లో 413మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ ప్రాతిపదికన పని చేస్తున్నారు. ఇందులో జిల్లా ప్రాజెక్ట్ కార్యాలయంలో 9మంది, మండల కార్యాలయంలో ఎంఐఎస్‌లు 8మంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 8మంది, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లు 40మంది, ఐఈఆర్పిలు 24 మంది, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు 49 మంది, మెసెంజర్లు 8మంది, కేజీబీవీ యుఆర్ఎస్‌లలో టీచింగ్ విభాగంలో 153 మంది, నాన్ టీచింగ్ విభాగంలో 114 మంది, మొత్తం 413 మంది హన్మకొండ జిల్లాలో పని చేస్తున్నారు. వీరంతా గత బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగాల క్రమబద్ధీకరణకు అనేకమార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయింది. అయితే 2023 ఆగస్టు నెలలో పాఠశాల విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించి, ఆందోళనలు చేపట్టారు. అనంతరం రిలే నిరాహార దీక్షలు చేపట్టి 42 రోజుల పాటు కొనసాగించారు. ఎన్నికల ముందు 2013 సెప్టెంబర్ 13న ప్రస్తుత ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె నాగరాజు సమక్షంలో ఏకశిలా పార్కు వద్ద ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్పుడు టీపీసీసీ అధ్యక్షుని హోదాలో సందర్శించి మాట్లాడి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో సమస్యలు పరిష్కరించి ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పాలనలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెట్టి చాకిరికి గురై కనీస వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలవుతున్నా ఇప్పటి వరకు తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయడంలేదని ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. హన్మకొండ జిల్లాకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి అప్పుడు ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసి లేదా కనీసం మినిమం టైం స్కేల్ ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నారు. రాజ్యాంగబద్ధంగా అధికరణ 16 ప్రకారం, జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా డిగ్రీ, బీఈడీ, టెట్ ఉత్తీర్ణతతో పాటు కలెక్టర్లు చైర్మన్, డీఈఓ, డైట్ ప్రిన్సిపాల్, ఒక సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ మెంబర్లుగా, జిల్లా ప్రాజెక్ట్ అధికారి కన్వీనర్‌గా ఐదుగురు జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా అన్ని అర్హతలతో నియమించబడ్డామని విజ్ఞప్తి చేస్తున్నారు.

మా ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి : మొగిలిచర్ల శ్రీనివాస్ (టీఎస్ఎస్ఏ ఉద్యోగ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు, టిసిఆర్పిఏ రాష్ట్ర కమిటీ బాధ్యులు)



సీఎం రేవంత్‌రెడ్డి హన్మకొండలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన దీక్షా శిబిరాన్ని సందర్శించి అప్పుడు మాకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగితే తమ సమస్యలు పరిష్కారమవు తాయని రేవంత్‌రెడ్డి స్వయంగా చెప్పారు. హన్మకొండ జిల్లాకు వస్తున్న సంద ర్భంగా అప్పటి హామీని దృష్టిలో పెట్టుకుని తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలి.

ఉద్యోగ భద్రత కల్పించండి : క్రాంతి (కంప్యూటర్ ఆపరేటర్ కం సిస్టం అనలిస్ట్, డిపిఓ హనుమకొండ, డిస్టిక్ కంప్యూటర్ ఆపరేటర్స్ రాష్ట్ర అధ్యక్షులు)



రాజ్యాంగబద్ధంగా అధికరణ 16ప్రకారం ఉద్యోగాలకు కావాల్సిన అర్హతలతో మేము నియ మించ బడ్డాం. సుప్రీం కోర్టు తెలిపిన ప్రకారం క్రమబద్ధీకరణకు అర్హులం. తక్షణం సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి మా ఉద్యోగాలను క్రమ బద్ధికరించాలి.

మానవత్వం లేని ప్రభుత్వాలు ఉండటం దురదృష్టకరం : తిరందాసు సంతోష్ కుమార్ (టిసిఆర్పిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సమగ్ర శిక్ష రాష్ట్ర ఉద్యోగ సంఘ బాధ్యులు)



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగంలో చేరిన దగ్గరి నుండి 300లకు పైగా ఎస్ఎస్ఏ ఉద్యోగులు మరణించారు. ఈ నెలలోనే రాష్ట్రవ్యాప్తంగా ఆరుగురు ఉద్యోగులు చనిపోయారు. నేటి వరకు వారికి కనీసం పునరల్ చార్జీలు అందించని ప్రభుత్వాలు ఉండడం దురదష్టకరం. విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదాలకు కొందరు చనిపోతే చాలీచాలని వేతనాలతో అప్పుల బాధ భరించలేక గుండె నొప్పితో చనిపోయారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 15మంది క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు చనిపోయారు.కానీ ప్రభుత్వం నేటికీ ఏ ఒక్కరిని ఆదుకోలేదు. ఉద్యోగ భద్రత లేకపోవడంతో వారి కుటుంబాలు వీధిన పడ్డాయి. వీరందరికీ ఉద్యోగ భద్రత లేకపోవడమే కారణం.

'సమాన పనికి సమాన వేతనం అందజేయాలి' : రాజు (టెక్నికల్ పర్సన్ సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు కార్యాలయం హన్మకొండ జిల్లా)



సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమగ్ర శిక్షలో పని చేస్తున్న మా ఉద్యోగులందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం తక్షణమే అమలు చేయాలి. ఇచ్చిన మాటకు సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉండాలి.

ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ పనుల్లో వేగం పెంచాలి

బండ్ అభివద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

ప్రసాద్ స్కీంలో భాగంగా మంజూరైన ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ పనుల్లో వేగం పెంచాలని సంబంధిత టూరిజం శాఖ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. గురువారం వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామంలో నిర్మిస్తున్న ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ పనులను, రామప్ప దేవాలయ ఈస్ట్ రోడ్డు, మెయిన్ కెనాల్, రిజర్వాయర్, బండ్‌లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివద్ధి పనులను త్వరితగతిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. రామప్ప దేవాలయం తూర్పు ద్వారం ఎదురుగా 10ఎకరాల స్థల విస్తీర్ణంలో 61.99 కోట్ల రూపాయలతో గ్లాస్ వర్క్‌తో కూడిన ఫుడ్ కోర్ట్ అలంకారాలతో కూడిన సావనీర్ స్టాల్స్ (9 స్టాల్స్) టాయిలెట్ బ్లాక్-2, సెక్యూరిటీ క్యాబిన్-2, కాంపౌండ్‌వాల్, అలంకార గేట్లు పరికరాలతో ఫౌంటెన్ నిర్మాణం, అలంకారంతో వంపు (కాకతీయ శైలి) సంప్ నిర్మాణం పనులలో వేగం పెంచాలని టూరిజం శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ రామప్ప సరస్సును సందర్శించి, నీటి నిల్వ సామర్థ్యం ఆయకట్టు తదితర అంశాలను నీటి పారుదల శాఖ అధికారులను అడిగి



తెలుసుకున్నారు. సరస్సు మత్తడిని పరిశీలించి వరదల నేపథ్యంలో అధిక వరదలను ఎలా నియంత్రణ అనే అంశాలను పరిగణనలోకి తీసుకొని వాటి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బండ్ వైండింగ్, సుందరీకరణ పనులను ప్రారంభించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను వెంటనే తొలగించాలని స్థానిక ఎంపీఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీపతి, నీటిపారుదల శాఖ డీఈ రవీందర్‌రెడ్డి, టూరిజం శాఖ డీఈ రామకష్ణ, ఏఈ విజయ్, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో రాజు, ఎంపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేడారంలో హుండీల లెక్కింపు

మొత్తం ఆదాయం 42,10,902

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారం సమ్మక్క-సారలమ్మ హుండీలను దేవదాయ శాఖ అధికారులు భారీ బందోబస్తు నడుమ గురువారం లెక్కించారు. సమ్మక్క ఆదాయం రూ.21,83,867, సారలమ్మ ఆదాయం రూ.17,58,083, గోవిందరాజు ఆదాయం రూ. 1,13,998, పగిడిద్దరాజు రూ. 1,54, 954. సమ్మక్క సారలమ్మ మొత్తం వనదేవతల ఆదాయం 42,10,902 లక్షలు ఆదాయం వచ్చినట్లుగా ఎండోమెంట్ ఈవో రాజేంద్రం తెలిపారు. మహా జాతర అనంతరం మార్చి 28, నుంచి జూన్ 27వరకు మూడు నెలల్లో 22హుండీలలో వచ్చిన మేడారం వనదేవతల ఆదాయమని తెలిపారు. కాగా స్థానిక ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, పూజారులు చందగోపాల్, చందా రఘుపతి, సిద్ధబోయిన అరుణ్, సిద్ధబోయిన నితిన్,



వసంతరావు, కాక కిరణ్, పూజారులు, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సూపరింటెంట్ క్రాంతి, జూనియర్ అసిస్టెంట్లు, రాజేశ్వరరావు, జగన్, మధు, రఘుపతి, బాలకష్ణ, కిషన్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేగల సాంబయ్య, ఎండోమెంట్, రెవెన్యూ ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రవణ్‌శాస్త్రికి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ -నెక్కొండ

గ్రామ స్థాయిలో పుట్టి పెరిగినప్పటికీ పట్టుదలతో ఆధ్యాత్మిక, వేద జ్యోతిష్య రంగాల్లో ముందుకు సాగుతూ నెక్కొండకు చెందిన బూరుగుపల్లి శ్రవణ్‌శాస్త్రి ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు అందుకోవడం గర్వకారణమని నెక్కొండ ఎస్సై మహేందర్ అన్నారు. గురువారం నెక్కొండ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు గ్రహీత శ్రవణ్‌శాస్త్రిని పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. బొకే, మెమొంటోలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై ముఖ్యఅతిథిగా హాజరై శ్రవణ్‌శాస్త్రికి పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు. దక్షిణాది కంటే ఉత్తర భారతంలో వేద జ్యోతిషానికి అధిక ప్రాచుర్యం ఉందని గుర్తు చేశారు. ఉత్తరాది వారితో తెలంగాణవాసులు పోటీపడి ముందుకు సాగడం అభినందనీయమన్నారు.వేద జ్యోతిషంలో పరిశోధనలు అరుదుగా సాగుతున్నాయని, వేద విద్య పండిత పామరులకు మరింత చేరువ కావాల్సి



ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బివియన్ శాస్త్రి, గౌరవ అధ్యక్షుడు గిరగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మునిగే ప్రభాకర్, కోశాధికారి రాము, సంయుక్త కార్యదర్శులు సంగని మధు, ఎలికట్టే శ్రీనివాస్, పాత్రికేయ మిత్రులు దాసరి శ్రీనివాస్, పలుసం పూర్ణచందర్, శ్యామ్, హేమచందర్, శ్రీనివాస్, సురేష్, అశోక్, సైదులు, రాజనారాయణ, అరుణ్, గందే రాజు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ పాఠశాలలో అడ్మిషన్ కోసం క్రీడలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

స్పోర్ట్స్ పాఠశాలలో అడ్మిషన్ కోసం నాల్గో తరగతి లోపు విద్యార్థులకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో గురువారం క్రీడలు నిర్వహించినట్లు మండల విద్యాధికారి గొంది దివాకర్ తెలిపారు. ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న కరీంనగర్,ఆదిలాబాద్, హకీంపేట్‌లో గల స్పోర్ట్స్ స్కూల్‌లో అడ్మిషన్ కోసం నాల్గో తరగతి లోపు బాలబాలికలకు పలు క్రీడలు నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల బాల బాలికలకు, బ్యాటరీ టెస్ట్, రన్నింగ్, త్రోబాల్, పలు అంశాల్లో ఎంపికలు జరిపి 10మందిని ఎంపిక



చేశారు. వీరిని రేపు ములుగు జిల్లా కేంద్రంలో జరిగే ఎపికకు పంపనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు ఎం సుధాకర్, యాలం ఆదినారాయణ, బీ సరిత, ఉపాధ్యాయులు, కన్నయ్య, ఎమ్మార్సీ విష్ణు, క్రీడాకారులు పాల్గొన్నారు.



సీపీని కలిసిన సెంట్రల్ జోన్ డీసీపీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్ సెంట్రల్ జోన్ డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన షేక్ సలీమా, వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిశారు.శుక్రవారం వరంగల్ పోలీసు కమిషనర్‌కు డీసీపీ సలీమా మొక్కనందించారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల భూపతిపూర్ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు కొడెం మల్లయ్య-పద్మల కూతురు అంకిత ఇటీవల మృతి చెందింది. గురువారం దశదినకర్మ సందర్భంగా కాటాపూర్ ఏరియా భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) కార్మికులు సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారి రూ.15వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుడు కొడెం మల్లయ్య కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) మండల అధ్యక్షులు చిట్టినేని శ్రీనివాస్, కాట నర్సింగరావు, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి, భవన నిర్మాణ కార్మికులు కనుమల్ల శ్రీను, ఎట్టి నరేష్, పల్నాటి సత్యం, నామని సారయ్య, పర్వతాల కష్ణ మబ్బు నరేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భద్రయ్య కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో అంగిడి భద్రయ్య సంవ త్సరీకం కార్య క్రమంలో వర్ధన్నపేట సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపెల్లి సాయిలు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కడమంచి యాదగిరి, గోడిశాల బిక్షపతి, సదానందం హాజరై భద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం, ఆర్థిక సాయం అందించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగ నాయకులస్వామి గుట్ట ప్రాంగ ణంలో నూతనంగా నిర్మి స్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆల య నిర్మాణం కోసం వేమిశెట్టి సుమ-నవీన్ దంపతులు తమ వంతు సాయంగా విరాళం రూ.5,116లు అందజేశారు. ఈ నగదును ఆలయ కమిటీకి అంద జేసినట్టు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం | జూన్ 28, 2024 | www.navatelangana.com



హెచ్‌సీయూ వీసీని తొలగించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న హెచ్‌సీయూ(హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ) వీసీని విధుల నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ రెండవ గేటు వద్ద యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి వీసీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సుకున్ యూనివర్సిటీ ఫెస్టివల్‌ను నిర్వహించాలని విద్యార్థి సంఘం యూనివర్సిటీ అధికారులను అడిగినప్పటికీ స్పందించ లేదని, దీంతో విద్యార్థి సంఘమే సొంత డబ్బులతో ఫెస్టివల్ నిర్వహించ డానికి మే 23 నుండి 25 వరకు తేదీలు ప్రక టించిందన్నారు. కానీ, ఫెస్టివల్‌కు అడ్మిన్స్ పర్మిషన్ లేదనే సాకుతో ఫెస్టివల్ నిర్వహించొద్దని అన్నారని తెలిపారు. చేసేదేమీ లేక వీసీ ఇంటి ముందు శాంతియుత నిరసనకు దిగగా కేసులు నమోదు చేయించారన్నారు. స్టూడెంట్ యూనియన్ అధ్యక్షులు ఎస్ఎఫ్ఐ కమిటీ సెక్రటరీ నలుగురు విద్యార్థులను సస్పెండ్‌కు గురి చేశారన్నారు. మరో ఐదుగురు విద్యార్థులకు రూ.10వేల జరిమానా విధించారన్నారు. ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన అడ్మిన్‌ను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ జాయింట్ సెక్రెటరీ జస్వంత్, సందీప్ రాజకుమార్, వైష్ణవి, అనూష, శిరీష, ప్రవళిక, సుమన్ కుమార్, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బొజ్జతారకం 85వ జయంతి



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

స్థానిక అంబేద్కర్ జంక్షన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య, ఉమ్మడివరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల పైడి ఆధ్వర్యంలో ప్రజా హక్కు ల నేత, సీనియర్ న్యాయవాది బొజ్జతారకం 85వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పలు సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు బొజ్జ తారకం చిత్రప టానికి పూలమాలేసి నివాళులర్పించారు. బహుజన ఉద్యమ నాయకుడు బండి మొగిలితో కలిసి సాంబయ్య , ముఖ్య అతిథిగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తాడిశెట్టి క్రాంతి కుమార్ హాజరై మాట్లాడారు. బొజ్జతారకం అంబేద్కర్ వాదిగా ప్రజా హక్కుల కోసం న్యాయవాదిగా విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. అలాంటి మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంటెస్టెండ్ తాడిశెట్టి క్రాంతికుమార్, ఆర్పిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వర రమేష్, జిల్లా అధ్యక్షురాలుపీసరి రజిత, మహిళా విభాగం ఎండీ హసీనా, ఆర్పిఐ లీగల్ అడ్వైజర్ చేపూరి విజయ, తదితరులు పాల్గొన్నారు.

ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ.. తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-కమలాపూర్

అధికవేగంతో వెళ్తున్న బొగ్గు లారీ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన మండలంలోని ఉప్పల్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి నుంచి ఉప్పల్ రైల్వేస్టేషన్‌కు నిత్యం వందలాది లారీలతో బొగ్గు సరఫరా చేస్తున్నారు. బుధవారం అర్ధరాత్రి బొగ్గులోడుతో లారీ అధిక వేగంతో వెళ్తూ అదుపుతప్పి అదే గ్రామానికి చెందిన సిరిమల్ల చేరాలు ఇంట్లోకి దూసుకెళ్లింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు తెలిపారు. ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్ స్తంభాలను లారీ ఢీ కొట్టడంతో రెండు విద్యుత్ స్తంబాలు విరిగిపడ్డాయి. లారీల ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ లోడతో రహదారి పై వెళ్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అతివేగం, అజాగ్రత్త తో లారీలు నడుపుతున్న వారిని కట్టడి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎంపీపీపై చీటింగ్ కేసు...

నవతెలంగాణ - శాయంపేట

దళిత బంధు పథకం ఇప్పిస్తానని, ఎంజెపి గురుకుల పాఠశాల సీట్లు కేటాయిస్తానని డబ్బులు తీసుకొని పనిచేయకపోవడంతో బాధితుల ఫిర్యాదు మేరకు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్ ప్రమోద్‌కుమార్ గురువారం తెలిపారు. వివవరాల్లోకెళ్తే.... మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన ముక్కెర రమేష్ 2022లో దళిత బంధు పథకానికి దరఖాస్తు చేసుకున్నాడు. ప్రగతిసింగారం గ్రామానికి చెందిన ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, అదే గ్రామానికి చెందిన ఫంగ ఇంద్రయ్యతో కలిసి కుట్రపన్ని ముక్కెర రమేష్‌తో దళిత బంధు రావాలంటే ఎంపీపీని కలవాలని, లేదంటే పథకం రాదని ఇంద్రయ్య చెప్పాడు. దీంతో రమేష్ ఎంపీపీని కలవగా రూ.2లక్షలు చెల్లించాలని చెప్పాడు. దీంతో రమేష్ ఎంపీపీ కి డబ్బులు ఇవ్వమని ఇంద్రయ్యకు ఫోన్ పే ద్వారా 50 వేల రూపాయలు, నగదు 50 వేల రూపాయలు మొత్తం లక్ష చెల్లించారు. ఎంజెబీపి గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు ఇప్పిస్తానని మరో ముగ్గురి వద్ద రూ.50వేలు వసూలు చేశాడు. కానీ, పనులేమీ చేయకపోవడంతో బాధితులు తమ డబ్బులు తమకు ఇవ్వాలంటూ ఒత్తిడి చేశారు. అయినా కుంటి సాకులతో ఏండ్లు గడపడంతో పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎంపీపీతోపాటు ఇంద్రయ్యపై కేసు నమోదు చేశామని, ఎంపీపీని 14 రోజుల రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

'ప్రభుత్వ డాక్టర్ల'పై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాకతీయ మెడికల్ కాలేజీ ఆస్పత్రి, ఎంజీఎంలో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులు ప్రజలకు సేవలు అందించకుండా ప్రైవేటుగా వైద్యం నిర్వహిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడారు. అనేక సార్లు ప్రభుత్వం, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి పట్టించుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. చాలామంది వైద్యం కోసం కేఎంసీ, ఎంజీయంకు వస్తుంటే విధుల్లో ఉండాల్సిన డాక్టర్లు అందుబాటులో లేక చాలామంది ప్రైవేటుకు వెళ్లి వైద్యం చేసుకునే పరిస్థితి లేక ఇంటి దగ్గరే రోగాలతో మగ్గిపోతున్నారని అన్నారు. ఆస్పత్రి సందర్శనకు నేడు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ప్రైవేటు వైద్యం నిర్వహిస్తున్న ప్రభుత్వ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, కమిటీ సభ్యులు సముద్రాల అనిల్, విజ్ఞప్తి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన అనంతల సుధాకర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. గురువారం బాధిత కుటుంబాన్ని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్, నాయకులు పల్లెబోయిన సారయ్య, అడుప ప్రభాకర్, తదితరులు ఉన్నారు.



ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ -పరకాల



ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పైడిపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానిక సీఐ రవిరాజు కథనం ప్రకారం మండలంలోని పైడిపల్లి గ్రామానికి చెందిన కండి రామ్ చరణ్(బన్నీ)(25) తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకుండా కుటుంబ ఆసరాకు పట్టణంలోని ఓ పెట్రోల్ బంకులో పనిచేస్తున్నాడు. ఈక్రమంలో ఓ అమ్మాయిని ప్రేమించాడు. పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరిగింది. కొంతకాలంగా మనోవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లిన అనంతరం ఎవరు లేని సమయంలో ఇంట్లో చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పొలం పనులకు వెళ్లి వచ్చిన తల్లి చూసి బోరున విలపించి చుట్టుప్రక్కల వారికి సమాచారం ఇచ్చింది. వారు వచ్చి చూసే సరికి అప్పటికే రామ్‌చరణ్ మృతిచెంది ఉన్నాడు. రామ్ చరణ్ ప్రేమ విఫలమై మనోవేదనలో ఉరేసుకొని మృతి చెందాడని తండ్రి వెంకట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

రూ.26,000 కనీస వేతనం ఇవ్వాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్

నవతెలంగాణ-సుబేదారి





మున్సిపల్ కార్మికులకు రూ.26,000 కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా చేపట్టారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అందరికంటే ఎక్కువ పని చేస్తూ తక్కువ వేతనాలు పొందుతున్నది ము న్సిపల్ కార్మికులేనని అన్నారు. మునిసిపల్ కార్మి కుల పట్ల పాలకవర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలం గాణ రాష్ట్రంలో ఏ ఒక్క కార్మికుడి సమస్యను పట్టించుకోకుండా నియంతత్వంగా వ్యవహరించి నందుకు గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు, కార్మి కులు చిత్తుగా ఓడించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకొస్తే కార్మికుల జీతాలు పెంచు తామని, ప్రైవేట్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీనిచ్చారని, అమలు చేయాలన్నారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు,ఎమ్మెల్యే, ఎంపీలు మం త్రులు మాత్రం జీతాలు పెంచుకొని, నిత్యం శ్రమిస్తూ, తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికు లకు కనీస వేతనాలు ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. పక్క రాష్ట్రం ఇస్తున్నట్లుగా వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి ఉప్పలయ్య మాట్లాడుతూ... మునిసిపల్ కార్మికులకు ఇవ్వాల్సిన యూనిఫార్మ్, చెప్పులు ,నూనెలు, చీపుర్లు, గ్లౌజులు, పుష్కార్ట్స్ గత రెండు మూడు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని విమ ర్శించారు. అలాగే ప్రమాదంలో చనిపోయిన మున్సిపల్ కార్మిక కుటుంబాలకి ఒకరికి ఉద్యోగం, నష్టపరిహారం ఇవ్వడానికి కమిటీ పే రుతో కాలయాపన చేస్తు న్నారని విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్క రించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే చలో అసెంబ్లీ కార్య క్రమాన్ని నిర్వహించి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తా మని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వి నతి పత్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీ ణ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి, యూనియన్ నాయకులు ఏల్పుల ధర్మరాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు బరుపట్ల మహేష్, మున్నంగి రఘు, యాస బాబు, మాతంగి నవనీత, బొక్క ఏలియా, నాగరాజు, రాజేంద్రప్రసాద్, సుధాకర్‌రెడ్డి, బొట్టు శీను, సురేందర్, రవి, మంద కు మార్, మట్యాడ ప్రకాష్, ప్రమీల, సుజాత, పార్వతి, రజిత, శ్రీను సాంబయ్య, ఎల్ల స్వామి పాల్గొన్నారు.

వరంగల్‌లో 23వ అతిపెద్ద 'మెడికవర్ హాస్పిటల్'

సీఎం ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉంది
సామాన్య, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందిచడానికే..
మెడికవర్ గ్రూప్ ఎక్సక్యూటివ్ డైరెక్టర్ పి హరికృష్ణ



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

సామాన్య మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందిచడానికే వరంగల్‌లో మెడికవర్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్రంలోనే వరంగల్‌లో 23వ అతిపెద్ద మెడికవర్ హాస్పిటల్ ప్రారంభం కాబోతుందని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నేడు(శుక్రవారం) హంటర్ రోడ్డు లో మెడికవర్ హాస్పిటల్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని మెడికవర్ గ్రూప్ ఎక్సక్యూటివ్ డైరెక్టర్ పి హరికృష్ణ అన్నారు. గురువారం మెడికవర్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరికృష్ణ మాట్లాడారు. దేశ వ్యాప్తంగా మెడికవర్ హాస్పిటల్స్‌లో 6000 బెడ్స్, 13000 పైగా సిబ్బంది, 1200 సూపర్ స్పెషలిస్టులు ఉన్నారన్నారు. అన్ని రకాల వ్యాధులు, క్లిష్టమైన ఆరోగ్య సమస్యలకు హైదరాబాద్‌కు వెళ్లకుండా వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లోనే అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామని అన్నారు. వరంగల్ మెడికవర్ హాస్పిటల్ లో 300 బెడ్స్,150 ఐసియూ బెడ్స్, 60 ప్రత్యేక బెడ్‌లను ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని రకాల వైద్య పరికరాలతో డయాలసిస్, ఏంఆర్సి, సిటీ, క్యాట్‌లెట్ మెడికల్ ఎక్యూమేట్స్‌లతో కూడుకుందని అన్నారు. వేరే రాష్ట్రాలు, జిల్లాలు, వరంగల్ జిల్లా నుంచి అనుభవజ్ఞులైన డాక్టర్లను రిక్యూర్మెంట్ చేశామని అన్నారు. 10 ఏండ్లలో 23 హాస్పిటల్‌లను ఏర్పాటు చేశామని అన్నారు. నాలుగు రాష్ట్రాలలో ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక బెంగుళూరులో 22వ హాస్పిటల్‌ను ప్రారంభించినట్టు చెప్పారు. తెలంగాణలో హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ ఇప్పుడు 23 వ అతిపెద్ద హాస్పిటల్‌ను వరంగల్‌లో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అలాగే జర్నలిస్టులకు స్పెషల్ కార్డులు అందజేసి ఉచిత వైద్యం అందజేస్తామని తెలిపారు. హాస్పిట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతారని డాక్టర్స్, అధికారులు, సిబ్బంది హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ సెంట్రల్ హెడ్ నమ్రత్త కుబేర్, తెలంగాణ హెడ్ సిద్ద రెడ్డి, బిజినెస్ హెడ్ మహేష్ డిడ్యూల్ కార్, డాక్టర్స్, తదితరులు పాల్గొన్నారు.



సీఎంకు స్వాగతం...

31 వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా హంటర్ రోడ్ లోని నూతన నిర్మాణానికి శ్రీకారం చుట్టిన మెడి కవర్ హాస్పిటల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు మెడికవర్ హాస్పిటల్‌ను సందర్శించారు. హాస్పిటల్ ఇన్చార్జిలతో మాట్లాడి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకో వాలని కోరారు. ఓరుగల్లు లోనే ఇలాంటి హాస్పిటల్ ప్రారంభోత్సవం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త కాసం ఓంనమశ్శివాయ, డాక్టర్ దుర్గేష్, అర్చన, హాస్పిటల్ మేనేజర్ సిద్దేశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై ప్రధాని మోడీ ఇప్పటివరకు నోరు మెదపకపోవడాన్ని నిరసిస్తూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ అంబేద్కర్ సర్కిల్ వద్ద మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి తిరుపతి మాట్లాడుతూ.... కేంద్ర పాలిత రాష్ట్రాలు కేంద్రంగా నీట్ పరీక్షల ప్రశ్నాపత్రం లీకేజీ జరిగిందని, ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుంచి 30 నుంచి 50 లక్షల రూపాయలు వసూలు చేశారని అన్నారు. విచారణలో నిజాలునిగ్గు తేలినా మోడీ నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. దేశంలో 24 లక్షల మంది విద్యార్థుల భవితవ్యంతో బిజెపి నాయకులు ఆటలాడుకుంటున్నారని అన్నారు. ఎన్‌టిఏ నిర్వహణలో అనేక లోపాలు వెలుగులోకి వచ్చినా నామ మాత్రమే చర్యలు తీసుకున్నారన్నారు. ఎన్‌టిఏ రద్దు చేసి గతంలో మాదిరిగా రాష్ట్రాల్లో వారిని పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, డివైఎఫ్ఐ నాయకులు పల్లపు సురేష్, రమణారెడ్డి, సంతోష్, ఎం, రమేష్, కష్ణవంశీ, ఎం.సంతోష్, కె ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



స్కూల్ బస్సును ఢీకొన్న కారు

స్కూల్ వ్యాన్ బోల్తా... తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-కమలాపూర్

ఏకశిల స్కూల్ వ్యానును కారు ఢీకొనడంతో ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలైనాయి. గురువారం మండలంలోని గ్రామ శివారులోని ఉమా మహేశ్వర ఫంక్షన్ హాల్ వద్ద హుజురాబాద్ పరకాల ప్రధాన రహదారిపై ఏకశీల స్కూల్ బస్సును ఢీకొన్న కారు ఘటనలో స్కూల్ వ్యాన్‌లో ప్రయాణిస్తున్న ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలు, కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. మండలంలోని కన్నూరు రాములపల్లి భీంపల్లి గ్రామాలకు చెందిన 30 మంది విద్యార్థిని, విద్యార్థులు ప్రయాణిస్తున్న ఏకశీల స్కూల్ కమలాపూర్ నుండి కన్నూర్ వైపు వెళ్తున్న బస్సును వెనుక నుండి అతివేగంగా వస్తున్నా కారు స్కూల్ వ్యాన్ ఢీకొనడంతో బోల్తా పడడంతో ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలైనట్లు కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సీఐ హరికష్ణ సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన వారిని 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



అల్ఫా ఒమేగా హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ కాజీపేట్ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ లో ఉచిత శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న 2, 3వ బ్యాచ్ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ జాన్ మార్కండేయ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లు, లక్కీ డ్రా ద్వారా ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ సమాజ సేవలో, మహిళా సాధికారతలో ముందువరసలో ఉండే అల్ఫా ఒమేగా ట్రస్ట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ రాజాలి, ఎంపీ సమత రాజు, నిఖిల్ జాన్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి అండగా ఉంటా

రేవూరి రణధీర్‌రెడ్డి

నవతెలంగాణ - ఆత్మకూరు

బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకుడు రేవూరి రణధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని కామారం గ్రామానికి చెందిన ఎలగొండ సాంబ లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మతి చెందడం జరిగింది. గురువారం మతిరాలి కుటుంబ సభ్యులను రణధీర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సహాయం అందించారు. కుంటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కామారం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్కర్స్ రాజు , తిరుమలగిరి మాజీ ఉప సర్పంచ్ మిర్యాల కుమార్, హౌజుబుజుర్గు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దామెర రాజు, శ్రవణ్, గుండబోయిన అజయ్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం ను కలిసిన 'అశోక్'

నవతెలంగాణ - శాయంపేట



ఎర్రబెల్లిలోని ఫామ్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావును గురువారం మండలంలోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ఉద్యమకారులు పడుతున్న బాధలను కేసీఆర్‌కు విన్నవించారు. రానున్న రోజుల్లో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత ఇస్తానని కేసీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జు అగ్రీ సైన్స్ అగ్రికల్చర్ ప్రైవేటు సంస్థ వారు హనుమాన్ ఫర్టిలైజర్స్ షాప్ యజమాని రాజు ఆధ్వర్యంలో గురువారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రీ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏరియా మేనేజర్ పి చైతన్య, ఎస్ఓ పి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులనే వసూలు చేయాలి : ఎంపీడీఓ



నవతెలంగాణ -పరకాల

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకే ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు వసూలు చేయాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. గురువారం మండల, పట్టణ కేంద్రాల్లోని పలు పాఠశాలల్లో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల నుండి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను, విద్యార్థుల సంఖ్య, తరగతి గదులు, పని చేస్తున్న ఉపాధ్యాయుల వివరాలు, అర్హతలు, బస్ కండిషన్ ఎలా ఉన్నాయో, డ్రైవర్లు లైసెన్సులు కలిగి ఉన్నారా అని తనిఖీ చేశారు. మండల పట్టణ, కేంద్రాలలోని నిరుపేద విద్యార్థులు ఎక్కువ ఉంటారని, వారు మంచి మార్కులు సాధించి ఫీజు కట్టలేని వారికి అవకాశాలు ఉంటే ఫీజులో రాయితీ కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. పాఠశాలలో మంచినీటి వసతి, బాత్రూమ్ సౌకర్యాలు, మెడికల్ కిట్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమాదేవి, నోడల్ అధికారి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రతి సోమవారం అన్ని తహసిల్దార్ కార్యాలయాలల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు మినీ సమావేశపు హాలులో ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహణ, ధరణి, మీ సేవా దరఖాస్తులు, ఎఫ్ లైన్ దరఖాస్తులు సర్వే ప్రక్రియ, భూములకు మార్కెట్ వ్యాల్యూ నిర్దేశించడం తదితర అంశాలపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రిజిస్ట్రేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భూ సమస్యలకు ధరణిలో ఏ మాడ్యూల్‌లో దరఖాస్తు చేయాలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అవగాహన కల్పించడానికి హెల్ప్ డెస్క్ లో సహాయకులను కేటాయించాలని సూచించారు. మీ సేవా ద్వారా వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. మీ సేవా, ప్రజావాణి హెల్ప్ డెస్క్ ల్లో దరఖాస్తులు ఏ విధంగా చేయాలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని ఆయా మండలాల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ ప్రజాభవన్ నుండి మన జిల్లాకు సిఫారసు చేసిన దరఖాస్తులు 135 ఉన్నాయని దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టి పోర్టల్ అప్ లోడ్ చేయాలని సూచించారు. సమస్య పరిష్కారంపై తప్పనిసరిగా దరఖాస్తుదానికి లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. మండలాల వారిగా ధరణి, మీ సేవా దరఖాస్తులు పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ రెండు రోజుల్లో దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సక్సేషన్ కొరకు వచ్చిన దరఖాస్తులు పరిశీలించి నోటీసులు జారీ చేయాలని, అభ్యంతరాలు రాకుంటే సక్సేషన్ చేయాలని, అట్టి నోటీస్ తహసీల్దార్, పంచాయతి కార్యాలయంలో ప్రదర్శింపచేయాలని తెలిపారు. భూ సర్వే కొరకు వచ్చిన ఎఫ్ లైన్ దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడిని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు భూములకు మార్కెట్ ధర నిర్ణయించాల్సి ఉన్నందున తహసీల్దార్‌లు మార్కెట్ నిర్దేశిస్తూ జిల్లా కమిటీకి సిఫారసు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి దేవరాజ్, సబ్ రిజిస్ట్రార్ రంజిత్, ఆర్డిఓ మంగిలాల్, అన్ని మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు రాయితీ కల్పించాలి

టీయూడబ్ల్యూజే ఐజేయు యూనియన్ నాయకులు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రవేట్ స్కూల్ ఫీజులో 50శాతం రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా నాయకులు కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు క్యాతం సతీష్, సామంతుల శ్యామ్ మాట్లాడుతూ... ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల దష్టికి తీసుకెళ్తూ, ప్రజా సంక్షేమం కోసం ఇరవై నాలుగు గంటలు ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్నామన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలో ఉన్న ప్రైవేట్, కార్పొరేటర్ పాఠశాలలో ఫీజు 50శాతం రాయితీ కల్పించే విదంగా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతల కుమార్‌యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వీరభద్ర స్వామి, రాష్ట్ర నాయకులు సామల శ్రీనివాస్ జిల్లా నాయకులు సట్ల మురళి, రజనీకాంత్, లక్ష్మణ్, రమేష్ రవితేజ, సమ్మయ్య గౌడ్, రవి, సతీష్, నరేందర్ చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం చూపాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-మహాదేవపూర్

కాటారం మండల కేంద్రంలోని స్థానికంగా అంబేద్కర్ కూడలికి చేరువలో ఉన్న ఎస్సీ కాలనీలోనీ మురుగు నీటి కాల్వకు శాశ్వత పరిష్కారం చూపించాలని సీపీఐ(ఎం) కాటారం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ కోరారు. గురువారం స్థానిక డిప్యూటీ తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ఎస్సీ కాలనీ డ్రైనేజీ కాలువలో నీటి సరఫరా లేక చెత్తాచెదారం పేరుకుపోయిందని, మురుగు నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా లాంటి జ్వరాలు ప్రబలుతున్నాయని అన్నారు. ఆ కాలువను ఆనుకొని దాదాపు 200 కుటుంబాలకు పైగా నివసిస్తున్నాయని అన్నారు. వెంటనే కాలువకు శాశ్వత పరిష్కారం చూపించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంతెన సుధాకం, తదితరులు పాల్గొన్నారు.

ఇండియా టుడే సర్వేలో పింగిళి కళాశాలకు అత్యున్నత ర్యాంక్

నవతెలంగాణ-నయీమ్‌నగర్

వడ్డేపల్లి పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల(స్వయం ప్రతిపత్తి)కు దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా విభాగంలో ఇండియా టుడే నిర్వహించిన బెస్ట్ కాలేజస్ ఆఫ్ ఇండియా సర్వేలో వివిధ విభాగాలలో టాప్ టెన్ లో చోటు లభించింది. పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలను హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి, కళాశాల సిబ్బందిని అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ అడిగిన రెండో ఫ్లోర్‌లో హాస్టల్ బిల్డింగ్‌లు సమకూరుస్తానని అన్నారు. అనంతరం కళాశాల 2024-25 అడ్మిషన్ బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అతి తక్కువ ఫీజుతో, మెరుగైన విద్యనందిస్తున్న కళాశాలల జాబితా ర్యాంకులలో అత్యున్నత ర్యాంక్‌లు సాధించడం విశేషం అన్నారు. తెలంగాణలో ఈ గౌరవం దక్కిన ఏకైక కళాశాల పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల ఉన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి, ఎగ్జామినేషన్ కంట్రోలర్ డాక్టర్ డి రామకృష్ణ రెడ్డి, డాక్టర్ బి సురేష్ బాబు, బి జగదీష్ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో కూడా 'ప్రజావాణి'

నవతెలంగాణ-గణపురం

భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో కూడా ఉదయం 10:30 గంటలకి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్ధార్ మురళీధర్ రావు, డిటి భాస్కర్. గురువారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చే సోమవారం నుండి ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంతో పాటు తహసిల్ధార్ కార్యాలయంలో కూడా ప్రజావాణి కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మండల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు

నవతెలంగాణ-మహదేవపూర్

తహసీల్దార్ లతో జరిగిన మండల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి మండల కేంద్రంలో నిర్వహించాలని ఆదేశించారు. తదనుగూనంగా ప్రతి సోమవారం మహాదేవపూర్ తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటలకి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ గురువారం ప్రకటనలో తెలిపారు. మండల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.









విద్యుద్ఘాతంతో ఐదు ఆవులు మృత్యువాత

రూ.5 లక్షల నష్టం
ఆర్థికంగా ఆదుకోవాలి
బాధిత రైతు విజ్ఞప్తి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో ఐదు ఆవులు మృత్యువాత పడిన ఘటన జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం... ఎడ్లపల్లి గ్రామంలోని రైతు తెప్పల మధుసూదన్‌కు చెందిన ఐదు ఆవులను మేతకోసం విడిచి పెట్టాడు. ఆవులు మేసుకుంటు గ్రామ శివారు పొలాల్లోకి వెళ్లాయి. అక్కడే 11కేవీ విద్యుత్ తీగలు తెగిపడి ఉండగా ప్రమాదవశాత్తు వాటికి తగిలి విద్యుద్ఘాతంతో అక్కడికక్కడే మృత్యువాతపడ్డాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ ఘటన జరిగిందని బాధిత రైతు ఆరోపించాడు. తమకు రోజు ఆవుల పాలతో రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఆదాయం వచ్చేదని, దాంతోనే తన కుటుంబాన్ని పోషించుకునేవాడినని బాధిత రైతు కన్నీరుమున్నీరయ్యాడు. ఆవుల మృత్యువాతతో తమ కుటుంబం రోడ్డున పడిందని, ఆర్థికంగా ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు ఆదుకోవాలని బాధిత కుటుంబం వేడుకుంటోంది. కాగా సంఘటన స్థలాన్ని ఎంపీపీ సందర్శించారు. బాధితులు అధైర్య పడవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. విద్యుత్ శాఖ అధికారులు బాధిత రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి





ఉపాధి హామీ చట్టం జాబ్ కార్డు కలిగిన కూలీలకు పనిదినాలు కల్పించాలని, ఉపాధి హామీతో స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధి హామీ పనులు, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, మహిళా శక్తి కార్యక్రమం అమలు, మిషన్ భగీరథ ఇంటింటి సర్వే, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనుల పురోగతిపై విద్యాశాఖ, ఆర్‌డబ్ల్యుఎస్, పం చాయతీరాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ అబివృద్ధి శాఖల అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఏపిఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని మాట్లాడారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని అన్నారు. పనులు చేపట్టడం వల్ల ఉపాధి హామీలో కూలీలకు పని దినాలు పెరిగి ఆదాయం సమకూరుతుందని తెలిపారు. జూలై 1వ తేది నుండి వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభం కాబోతుందని దానికి అనుగుణంగా గ్రామాల, ప్రధాన రహదారులకు ఇరు వైపులా, ఖాళి ప్రదేశాలలో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. నర్సరీల్లోని మొక్కలను సంరక్షించి అందుబాటులోకి తేవాలన్నారు. ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు క్షేత్ర స్థాయిలో చేపట్టాలని, గ్రామస్థులకు నీటి గుంటల పై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త సేకరించి వర్మీ కంపోస్టు ఎరువు తయారు చేయు విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రై డే పాటించాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న 402 పాఠశాలలో 20710 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించి జూన్ 5వరకు మొదటి విడతగా 35 శాతం మంది విద్యార్థులకు అందించామన్నారు. జులై 15 వరకు ప్రతి విద్యార్థికి ఏకరూప దుస్తులు పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడీలలోని చిన్నారులకు పూర్వ ప్రాథమిక పాఠశాలలో భాగంగా ఏకరూప దుస్తులు పంపిణీ చేయాల్సి ఉన్నదని ఆగస్టు మొదటి వారం వరకు పంపిణీ ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు చిన్న కుటీర పరిశ్రమలు, క్యాటరింగ్, మీ సేవా కేంద్రాల ఏర్పాటు, పాల కేంద్రాలు, కోళ్ళ పెంపకం లాంటివి ఏర్పాటు చేసుకునేలా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటి సర్వే పారదర్శకంగా నిర్వహించి నివేదిక తయారు చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 143 పాఠశాలలో 50 శాతం అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తయ్యాయని అన్నారు. పనులు పూర్తి అయిన పాఠశాలలలో పెయింటింగ్ పనులు చేపట్టాలని, బిల్లులు చెల్లింపునకు ఎం బి నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డీపీఓ నారాయణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, డీఈఓ రామ్‌కుమార్ పాల్గొన్నారు.

జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి

జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో విలేకరులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీడియా, ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బంది సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన ఒరవడులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. జిల్లా అభివద్ధిపై తన ప్రాధామ్యాలను పాత్రికేయులతో పంచుకున్నారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి కృషి చేస్తానని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులు పూర్త య్యేలా చూస్తామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను బలోపేతం చేసి పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి వైద్యంపై ప్రజలకు నమ్మకం పెంపొందిస్తామని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా ఉచిత వైద్య పరీక్షలు ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తామని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు. వర్షాకాలంలో వరద ప్రభావిత ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి మండల వారిగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నామని తెలిపారు. ముంపు ప్రాంతాలను గుర్తించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాత్రికేయులు కలెక్టరేట్ ముందు పాత్రికేయులకు కేటాయించిన స్థలాల్లో ఇండ్లు నిర్మాణానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని, అర్హులైన పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిపిఆర్వో శ్రీనివాస్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ సింగరేణి సంస్థకు ఇవ్వొద్దు

నవతెలంగాణ-గణపురం



రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ సింగరేణి సంస్థకు ఇవ్వద్దని కేటీపీపీ ఉద్యోగులు ఇంజనీర్లు గురువారం జన్కో సీఈ సిద్దయ్యకు వినతిపత్రం అందించారు. రామగుండం ప్లాంట్ పాతబడడం వల్ల మూసివేత కార్యక్రమాలు జరుగుతున్నాయని ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బృందం ప్లాంట్ మూసివేత అనంతరం ఈ స్థలాన్ని సింగరేణి సంస్థ అప్పగించి సింగరేణి సూపర్ పవర్ థర్మల్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్రకటించారని అన్నారు. దానికి జెన్ కో ఉద్యోగులు ఇంజనీర్లు కలిసి రామగుండం ప్లాంట్ స్థలంను అలాగే ఉంచి జెన్ కో సంస్థ ద్వారానే థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని అన్నారు. ఈ విషయాన్ని జెన్ కో సంస్థ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ జిల్లా పలిమెల మండలం సర్వాయిపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పలిమెల మండల ఇన్‌చార్జి పత్తి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తిప్పనపల్లి భాస్కర్ మాదిగ, ఉపాధ్యక్షులుగా కలుగూరి రాజబాబు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కలుగూరి సాగర్ మాదిగ, కార్యదర్శిగా కలుగూరి దిలీప్ మాదిగ, సాంస్కృతిక కార్యదర్శిగా చిట్యాల నాని మాదిగ, కోశాధికారిగా కలుగూరి రణధీర్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా తిప్పనపల్లి శివాజీ మాదిగ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలిమెల మండల ఇన్‌చార్జి పత్తి మల్లేష్ మాట్లాడుతూ వచ్చేనెల 7నాటికి ప్రకాశం జిల్లా ఈదు మూడి గ్రా మంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంఘాన్ని స్థాపించి 30 సంవత్సరాలు అయిందని అన్నారు. అలుపెరుగని ఉద్యమ పోరాటాలు చేస్తూ భారతదేశ నలుమూల ఎమ్మార్పీఎస్ సంఘాన్ని విస్తరింప జసిన ఘనత మంద కృష్ణకే దక్కుతుందన్నారు. జూలై 7న ఓరుగల్లు పట్టణం లో జరిగే మాదిగల ఆత్మ గౌరవ మహా బహిరంగ సభను, కవాత్ ను విజయవంతం చేయాలని కోరారు.

కేటీకే-8 ఇంక్లైన్‌లో గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-గణపురం



సింగరేణి కేటీకే-8 ఇంక్లైన్‌లో గురువారం గై ర్హాజరైన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు మేనేజర్ భాను ప్రసాద్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డ్యూటీలు సక్రమంగా చేసుకుంటే ఉద్యోగుల కుటుంబానికి ఆర్థికంగా దోహద పడుతుందని అన్నారు. అలాగే కంపనీకి లాభాలు కూడా వస్తాయని తెలిపారు. విధులకు గైర్హాజరు కావడం వల్ల ఉద్యోగం నుండి డిస్మిస్ చేస్తామని అన్నారు.గైర్హాజరు కాకుండా విధులకు హాజరై కంపనీ ఉత్పత్తికి తోడ్పడలాని అన్నారు. ఈ ఒక్క గైర్హాజరు కౌన్సిలింగ్ లో యుక్త వయసు కలిగిన కార్మికులే ఎక్కువ సంఖ్యలో ఉండడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు రాంబాబు, సంక్షేమ అధికారి సాయికృష్ణ, పిట్ సెక్రటరీలు శంకర్, రాజేష్, పీఏ కిరణ్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం మహాదేవపూర్ మండల ప్రజలకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. పల్లెలకు కూడా మత్తు పదార్థాలు విస్తరించాయని అన్నారు. కళాశాల విద్యార్థులే కాకుండా పాఠశాల విద్యార్థులు కూడా గంజాయి లాంటి మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలను ఎవరైనా వాడిన, సరఫరా చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్ సిఆర్పిఎఫ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, ఐటీఐ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాటారం ఎస్ఐ అభినవ్ పాల్గొని మాట్లాడారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తులో రాణించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి మాట్లాడుతూ ఉన్నతంగా చదివి భవిష్యత్తులో ఉన్నతశిఖరాలు అధిరోహించాలన్నారు. ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సమ్మయ్య, సతీష్, షకీల్ ఖాన్, శ్రీధర్, రజిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురిపై అరెస్టు వారెంట్ : ఎస్సై

నవతెలంగాణ-గణపురం

గణపురం పోలిస్‌స్టేషన్ పరిధి వివిధ కేసుల్లో కోర్టులో వాయిదాలకు హాజరు కానీ ఐదుగురిపై అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు ఎస్సై మచ్చ సాంబ మూర్తి తెలిపారు. గణపురం గ్రామానికి చెందిన దిండు శంకర్, సీతారాంపురం గ్రామానికి చెందిన మండ రాములు, గాంధీనగర్ గ్రామానికి చెందిన. ఉల్లి రాజు, ధర్మ రావు పేట గ్రామానికి చెందిన గంపల మొగిలి, కోరే రాంబాబు, జెఎఫ్ సీఎం భూపాలపల్లి కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేయగా గురువారం ఈ ఐదుగురు ని రిమాండ్ నిమిత్తం పరకాల సబ్ జైల్‌కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా పోలిస్‌స్టేషన్‌ప సంబంధించి కేసులు ఉంటే వాటిని అశ్రద్ధ చేయకుండా వాయిదాలకు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు వారి కేసుల వాయిదాల వివరాలను కోర్టు నుండి గాని పోలీస్ స్టేషన్ నుండి గాని సమాచారాన్ని తెలుసుకోవాలని అన్నారు. కేసు వాయిదాలకు విధిగా కోర్టు లో హాజరు కాకుంటే అరెస్ట్ వారెంట్ తీసుకొని వారిని రిమాండ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ మచ్చ సాంబమూర్తి తెలిపారు.

జైలుకు 33మంది నిందితులు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల సర్కిల్ పరిధి చిట్యాల,రేగొండ,మొగులపల్లి టేకుమట్ల ,ఘనపూర్ పోలీస్ స్టేషన్‌ల పరిధి వివిధ కేసుల్లో నేరారోపణలు ఎదుర్కొంటున్న 33 మందిని జైలుకు తరలించినట్లు చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ గురువారం తెలిపారు. నిందితులు భూపాలపల్లి కోర్టులో వాయిదాలకు సరైన సమయంలో హాజరుకాని వారిపై మేజిస్ట్రేట్ నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ అయిన నిందితులు 33 మందిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పర్చామన్నారు. కాగా మేజిస్ట్రేట్ రామచంద్రా రావు ఉత్తర్వులతో వారిని ఖమ్మం జైలుకు తరలించామన్నారు. ఇప్పటికైనా నిందారోపణలు ఎదుర్కొంటున్న వారు కోర్టు నిర్దేశించిన సమయానికి కోర్టులో హాజరుకాకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్, ఘన్పూర్ ఎస్సై సాంబమూర్తి, రేగొండ ఎస్సై రవికుమార్, మొగుళ్ల పల్లి ఎస్సై అశోక్, టేకుమట్ల ఎస్సై ప్రసాద్, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు

పెద్దంపేట గ్రామంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామంలో ఇటీవల కొందరికి విష జ్వరాలు డెంగ్యూ తదితరవి వచ్చిన విషయం విధితమే. దీంతో డీఎంహెచ్ఓ ఆదేశాలకు గురువారం అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామారావు ఆధ్వర్యంలో ఉచిత వైద్యం శిబిరం ఏర్పాటు చేశారు. హాజరైన వారందరికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తప్పనిసరిగా కాచి చల్లార్చి వడపోసిన నీటిని మాత్రమే వాడాలని అన్నారు. వైద్య సిబ్బంది ప్రతి గృహాన్ని సందర్శించి అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం జాండీస్‌తో బాధపడుతున్న వారిని పరీక్షించి ఆర్‌డిటి పరీక్షలు చేయించారు. నెగిటివ్ రిపోర్ట్ వచ్చిన వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పూజెం రామారావు, హెచ్ఈఓ మురళీధర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్, హెల్త్ సూపర్వైజర్స్ మసుక్ ఆలీ, నిర్మల మేరీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎస్ఎంలు బ్యుల శ్రీలత, ఆశాలు. సమ్మక్క, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో డీఎఫ్ఓ పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి



శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం జనగామ జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య కుటుంబ సభ్యులతో కలిసి అభిషేకాలు, అర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో భాగం లక్ష్మి ప్రసన్న ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో అటవీ శాఖ పాలకుర్తి డిప్యూటీ రేంజ్ అధికారి జాటోతు నర్సింగ్ నాయక్, పాలకుర్తి కొడకండ్ల బీట్ అధికారి బబ్బురి అఖిలేష్ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, ఉప ప్రధాన అర్చకులు డివిఆర్ శర్మ, అర్చకులు దేవగిరి అనిల్, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్

నవతెలంగాణ-బచ్చన్నపేట



కేంద్రమంత్రి అయిన చౌదరి జయంత్ సింగ్‌ను వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రితో తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా కేంద్రంలో యువతకి, నిరుద్యోగులకు ఉపయోగపడేవిధంగా వారిలో ఉన్న నైపుణ్యాన్ని పెంపొందించి ఉపాధి ఉద్యోగ అవకాశాలను అందివ్వడానికి (వృత్తి విద్యా నైపుణ్య కేంద్రాలని) స్కిల్ డెవలప్మెంట్, కెరియర్ గైడెన్స్, కమ్యూనికేషన్ సెంటర్‌ని ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసి శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చూడాలని కోరారు. దానికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తాను వచ్చేనెలలో తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నానని అప్పుడు జనగామ ప్రాంతాన్ని సందర్శించి మీరుకోరిన విధంగా ఏర్పాటు చేయడానికి కృషిచేస్తానని తెలిపారన్నారు.



పార్లమెంట్ ముట్టడిలో యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పాలకుర్తి

నీట్ పరీక్ష పత్రాల లీకేజీలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గురువారం ఢిల్లీలో పార్లమెంటు ముట్టడి కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాలతో పార్లమెంటు ముట్టడి కార్యక్రమంలో భాగంగా జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిఆపరు. ఈ ధర్నా కార్యక్రమంలో రాజేష్ నాయక్, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జనగామ నియోజకవర్గ అధ్యక్షులు కమలాకర్ యాదవ్, పాలకుర్తి మండల అధ్యక్షుడు మాదాసు హరీష్, తొర్రూరు మండల అధ్యక్షులు ప్రవీణ్, కొడకండ్ల మండల అధ్యక్షులు యాకన్న, పెద్ద వంగర మండల అధ్యక్షులు హరికృష్ణ, నాయకులు అభిరామ్, బనుక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా నవీన్‌రెడ్డి నియామకం



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా మండలంలోని విశ్వనాథ పూర్ గ్రామానికి చెందిన పూండ్రు నవీన్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం ఆయన జిల్లా అధ్యక్షుడు జంగా రాజవెంకట నరసింహ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తనపై నమ్మకంతో భారతీయ జనతా యువ మోర్చా జిల్లా బాధ్యతలు అప్పజెప్పినందుకు బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు జంగ రాజవెంకట నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, రాష్ట్ర నాయకులు కేవీఎల్ఎన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, బిజెపి డోర్నకల్ నియోజకవర్గం ప్రబారి బీరప్ప, బిజెపి వరంగల్ పార్లమెంటు కో-కన్వీనర్ ఇనుగాల యుగంధర్ రెడ్డి, బిజెపి స్టేషన ఘనపూర్ నియోజకవర్గం కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర, జిల్లా అధికార ప్రతినిధి సంతోష్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు శానబోయిన మహిపాల్, బీజేవైఎం సీనియర్ నాయకులు శరత్ కుమార్, వినోద్ కుమార్,బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ దూసరి విజయ్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు రమణకి ధన్యవాదాలు తెలిపారు. తన నియామక మరింత బాధ్యత పెరిగిందన్నారు.

ఎంపీడీవో జలేందర్ రెడ్డి కి సన్మానం



నవతెలంగాణ-లింగాలఘనపురం

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనగామ జిల్లాలోనే లింగాల గణపురం మండలం మొట్టమొదటగా 19 అమ్మ ఆదర్శ పాఠశాలలో 19 పాఠశాలలకు సంబంధించిన పనులను 100శాతం పూర్తి చేసినందున మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో జలేందర్‌రెడ్డిలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం మండల నోడల్ ఆఫీసర్, ఇంజనీర్లను ప్రశంసిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ, డిఆర్డిఓ, డీఈవోలు పాల్గొన్నారు.

రెవిన్యూ ఉద్యోగిపై దాడిని ఖండిస్తున్నాం



నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి రెవిన్యూ అధికారులపై జరుగుతున్న బెదిరింపులను ఖండిస్తున్నామని బచ్చన్నపేట మండల కేంద్రంలో పనిచేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు గురువారం నిరసన చేపట్టి తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 23 న బాలానగర్ తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంఆర్‌వో వెంకటరెడ్డిని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆకస్మికంగా కార్యాలయానికి వచ్చి విధులు నిర్వహిస్తున్న వెంకటరెడ్డిని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అంతటితో ఆగకుండా సస్పెండ్ చేయించాలా అని బెదిరించి భయభ్రాంతులకు గురి చేశారని ఈ విషయంపై తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ నాను గెజిటెడ్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర సంఘం రాష్ట్రవ్యాప్తంగా తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీ పై మహిళా సంఘాల సభ్యులకు ఆన్‌లైన్ శిక్షణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని బచ్చన్నపేట మహిళా సంఘాల గ్రామైక్య సంఘాల అధ్యక్షుల సమావేశంలో సైబర్ సెక్యూరిటీ, సైబర్ జ్ఞాన్ పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి డిజిటల్ సేవా, కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు రాపెల్లి జ్యోతి వెంకటేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా సైబర్ సెక్యూరిటీ కోర్సును డిజిటల్ సేవా ఉచితంగా అందిస్తూ అవగాహన ఆన్లైన్ ద్వారా సైబర్ సెక్యూరిటీ శిక్షణ ఇచ్చుటకు గ్రామంలో పదవ తరగతి పైన చదువుకున్న మహిళలకు సంఘాల సభ్యులకు ఉచితంగా శిక్షణ తో పాటు సర్టిఫికెట్ కూడా ఇస్తున్నామని తెలిపారు. ఎవరైతే ఇట్టి శిక్షణ తీసుకోదల్చినవారు రాపెల్లి వెంకటేశ్వర్లు డిజిటల్ సేవా ఫోన్ నెంబర్ 9985876851 బచ్చన్నపేటను సంప్రదించగలరని కోరారు. ఈకార్యక్రమంలో ఏపీఎం నాగేశ్వరరావు , కమ్యూనిటీ కోఆర్డినేటర్ విజయలక్ష్మి , మండల సమైక్య పాలకవర్గం ఎంశాంతి, లత గ్రామ సంఘాల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

జిల్లాను మహిళా శక్తి దిశగా ఆదర్శవంతంగా నిలపాలి

కొత్త ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్

జిల్లాను మహిళా శక్తి దిశగా ఆదర్శవంతంగా నిలపాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఆయన అన్ని మండలాల ,సీసీలు, ఎపిఎంలు, వీఓలకు మహిళా శక్తి పథకంపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని మరింత ఎక్కువగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం (12) మండలాల వారీగా (466) మంది వీఓలు, (11,201) స్వయం సహాయక సంఘాలు, (1,25,716) మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని వివరించారు. జిల్లాలో ఈ సంఘాల ద్వారా మహిళలకు లక్ష్యానికి మించి ఉపాధిని కల్పించాలని సూచించారు. ఇప్పటివరకు వివిధ రంగాల్లో ఉపాధి కల్పనలో అభివద్ధి సాధించిన సీసీలు, వీఓలను కలెక్టర్ అభినందించారు. ప్రధానంగా ఏ లబ్దిదారులైనా మహిళా సంఘంలో తప్పనిసరిగా సభ్యులుగా ఉండాలన్నారు. ఏ పథకంలో అయినా సరే బ్యాంక్ లింకేజ్ ద్వారానే రుణాలు మంజూరు అవుతాయన్నారు. మైక్రో ఎంటర్ప్రైస్ యూనిట్ల ఏర్పాటు కింద ప్రతి ఒక్క వీఓ లక్ష్యాల వారీగా 25 మందిని గుర్తించి, మూడు రోజుల్లోగా నివేదికను సమర్పించాలని ఆదేశించారు. అలాగే స్వయం సహాయక సంఘాల అకౌంటింగ్ యాప్ లోనూ సంబంధిత పూర్తివివరాలను నమోదు చేయాలని సూచించారు. దీనికి రూ. 2 లక్షల వరకు రుణం అందించనున్నట్లు తెలిపారు. పెరటికోళ్ళ పెంపకానికి రూ. 3 లక్షల వరకు అందిస్తున్నట్లు తెలిపారు. పాడి, పశు పోషణ, సంరక్షణ కింద రూ.50,000 వరకు రుణం ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే మీ-సేవా కేంద్రాల ఏర్పాటుకు ఇంటర్మీడియెట్ పాస్ అయ్యి ఉండాలని, 18 సంవత్సరాల వయసు నిండి ఉండాలని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ కింద బ్యాంకులో 35 శాతం సబ్సిడీ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహిళా శక్తి పథకం కింద సంగం లో లేని (1800) మంది మహిళలను లక్ష్యాల వారీగా స్వయం సహాయక సంఘాల్లో చేర్చాలని తెలిపారు. అదే విధంగా ఇప్పటివరకు జిల్లాలో లేని వివిధ రంగాల్లో



ఉపాధి అవకాశాల కల్పనకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. కొత్తగా వెదురు తయారి యూనిట్, బ్యాండ్ సెట్, డిటర్జెంట్ పౌడర్ అండ్ సోప్ తయారీ యూనిట్, రెడీమేడ్ గార్మెంట్స్, డిజిటల్ నెట్వర్క్, డయాగ్నొస్టిక్ ల్యాబ్, ట్యూషన్ సెంటర్, బ్యూటీ పార్లర్, జ్యూట్ బ్యాగ్స్ యూనిట్, పే అండ్ యూజ్ టాయిలెట్స్, లాండ్రీ షాపులు, స్టీల్ దుకాణాలు, ఐస్ క్రీమ్ పార్లర్, తేనె సేకరణ యూనిట్, తదితర వాటి ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కొత్తగా వివిధ రంగాల తయారీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశాలు ఏర్పాటు చేసి, వారికి సంబంధించిన వివరాలను తెలియజేయాలని వీఓలకు సూచించారు. అలాగే మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మండలాల వారీగా ప్రతి రోజూ సంబంధిత వివరాలను నమోదు చేయాలని, నివేదికను కూడా సమర్పించాలని ఏపీఎం, డీపీఎం, సీసీలను ఆదేశించారు. అందరూ సమన్వయంతో పని చేయాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అంతకుముందు మహిళా శక్తి పథకంపై సీసీలు, వీఓలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ మొగులప్ప, డీవీహెచ్ఓ ఎస్ఎల్ మనోహర్, ఏపీడీ శ్రీనివాస రావు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఏపీఎంలు, డీపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను జూలై 7 లోగా పూర్తిచేయాలి

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, మిషన్ భగీరథ ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే పనులను వేగవంతం చేసి, సకాలంలో త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో కలెక్టర్ అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంఎస్ఓలు, ఎంపీఓలు, ఏఈలతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం (491) అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేయగా, ఆ కమిటీల ద్వారా జిల్లా వ్యాప్తంగా మొత్తం (291) ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను గుర్తించి, పనులు చేపట్టగా, వాటిలో (236) బడుల్లో పూర్తిస్థాయిలో పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 55 బడుల్లో 75 శాతం పనులు పూర్తయ్యాయని, జిల్లా వ్యాప్తంగా 81 శాతం పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని వివరించారు. ఈ క్రమంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, మిగిలిన పాఠశాలల్లో మరమ్మతుల పనులను జూలై 7 లోగా పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం లింగాల ఘనపురం మండలంలో (19) పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించగా, మొత్తం జిల్లాలో ప్రథమంగా ఆ బడుల్లో వంద శాతం పనులు పూర్తైన నేపథ్యంలో మండల ఎంఎస్ఓ విష్ణు మూర్తి, ఎంపిడిఓ జలందర్ రెడ్డి, ఏఈ పూర్ణ చందర్, మండల ప్రత్యేక అధికారి కేఆర్ లతలను కలెక్టర్ సత్కరించారుమ అనంతరం మిషన్ భగీరథ కింద ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వేపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న మిగతా నల్లా కనెక్షన్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి అలసత్వం తగదని, సర్వే పనులను వేగవంతం చేసి, సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే యాప్ లో సంబంధించిన అన్ని వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని సూచించారు. మిషన్ భగీరథ తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్త చర్యలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే సందర్భంగా గ్రామాల్లో ఫాగింగ్ చేయాలని, యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, గుడ్ గవర్నెన్స్ కింద సంబంధిత రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఈఓ రాము, డీఆర్డీఓ మొగులప్ప, సీపీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత చేప పిల్లల పథకానికి బదులు సొసైటీలకే నగదు జమ చేయాలి



ఎమ్మెల్యే కడియంకు వినతిపత్రం అందజేసిన మత్స్యకారుల సంఘం జిల్లా కమిటీ

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

గత ప్రభుత్వం అమలు చేసిన ఉచిత చేప పిల్లల పథకానికి బదులు సొసైటీలకే నగదు జమ చేయాలని గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలిసి పలు డిమాండ్లతో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కేంద్రంలో తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి ప్రత్యేక బడ్జెట్ రూ. 200 కోట్లు ఉచిత చేప పిల్లల పథకానికి నిధులు కేటాయించాలని, . ప్రతి మత్స్య సొసైటికి జల వనరులకు సరిపడే నాణ్యమైన చేప, రొయ్య పిల్లలను పంపిణీ చేయాలని. పంపిణిలో తేడా వస్తే ఆ సంస్థలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. మత్స్య పరిశ్రమ అభ్వివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మంత్రిని నియమించాలని, రెగ్యులర్ కమీషనర్ ను కేటాయించాలని, వచ్చే బడ్జెట్ రూ.5వేల కోట్లు నిధులు ఖర్చు చేయాలన్నారు. ప్రతీ మత్స్యకార సొసైటికి రూ. 10 లక్షలు, ప్రతి మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటికి, మహిళా మత్స్య సొసైటికి రూ. 5లక్షల చొప్పున ఆర్థిక సహకారం అందించి సొసైటీలు స్వతంత్రంగా వృత్తి వ్యాపారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో ఐదు ఎకరాల స్థలంలో పది కోట్ల రూపాయలు, ప్రతి మండల కేంద్రంలో ఒక్క ఎకరం స్థలంలో కోటి రూపాయలతో శాశ్వత హేరిల్సేల్, రిటైల్ చేపల మార్కెట్లు నిర్మించి, మత్స్యకారులకు మెరుగైన ఉపాధి కల్పించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల విజేందర్, గొడుగు వెంకట్, జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి భిక్షపతి, సహాయ కార్యదర్శి నీరటి చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు కండ్లకొల్ల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

అమరుడు ఆకుల పెంటయ్య స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం ఉద్యమిద్దాం..

.సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

అమరుడు ఆకుల పెంటయ్య స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం ఉద్యమిద్దాం అని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ ప్రాంత కార్మికోద్యమ నిర్మాత అమరజీవి ఆకుల పెంటయ్య 12వ వర్ధంతి సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో గురువారం జనగామ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అమరజీవి ఆకుల పెంటయ్య స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం మెరుగైన వేతనాల కోసం ఉద్యమించాలన్నారు. ప్రస్తుతం సంక్షేమం, సామాజిక భద్రత కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. నీతి నిజాయితీగా కార్మికులకు హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనగామ మున్సిపల్ వైస్ చైర్మన్ గా, ఇన్‌ఛార్జ్ చైర్మన్‌గా జీవితాంతం పాటుపడిన ఆకుల పెంటయ్యని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆకుల పెంటయ్య కుమారులు ఆకుల వేణుగోపాలరావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు, సీపీఎం



పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సీఐటీయూ పట్టణ కన్వీనర్ సుంచు విజేందర్, సీపీఎం సీనియర్ నాయకులు ఎండి దస్తగీర్, జిల్లా కమిటీ సభ్యులు బోడ నరేందర్, ఉపేదంర్, ఎండి. హజార్, బెల్లంకొండ వెంకటేష్, కళ్యాణం లింగం, ఎండి గౌసియా, వరలక్ష్మి, లలిత, హమాలి సంఘం నాయకులు గుండెల్లి రాజు, పూజారి ఎల్లయ్య, కూరాకుల శ్రీనివాస్, సీపీఎం సీనియర్ నాయకులు పాము కృష్ణమూర్తి, రమావత్ మిత్యా నాయక్, బాల్నే వెంకట మల్లయ్య, గాడి శివ, చిలువేరు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ స్వప్న పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి



పరామర్శించిన సీఐటీయూ, సీపీఎం నాయకులు

నవతెలంగాణ-జనగామ

జిల్లా కేంద్రాల్లోని చంపకిల్స్ ఎంసీహెచ్ హాస్పిటల్లో విధులు నిర్వహిస్తున్న హాస్పటల్ సెక్యూరిటీ ఆడెపు స్వప్న పై దాడి చేసి గాయపరిచిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు డిమాండ్ చేశారు.గురువారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సెక్యూరిటీ స్వప్నను సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. జరిగిన ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హాస్పటల్ నియమ నిబంధనల మేరకు సెక్యూరిటీగా పనిచేస్తున్న స్వప్నను కొబ్బరి బోండాలు హాస్పిటల్ లోనికి తీసుకపోవద్దు అన్నందుకు ఘర్షణ పడి మహిళా అని చూడకుండా కాళ్లతో తన్ని చేయి ప్యాక్చర్ అయ్యేలా వడి పెట్టి తీవ్రంగా గాయపరచడం అమానుషమని తీవ్రంగా ఖండించారు. హాస్పటల్ సిబ్బందిపై దాడి జరిగితే హాస్పటల్ సూపరింటెండెంట్ సంబంధిత అధికారులు ఇప్ప టివరకు స్పందించకపోవడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా స్పం దించాలని డిమాండ్ చేశారు. హాస్పటల్లో సిబ్బందిపై అనేక విధాలుగా వేధి ంపులు దా డులు జరుగుతున్నాయని, హాస్పటల్ వైద్య సిబ్బందికి రక్షణ కల్పి ంచాల్సిన బా ధ్యత అధికారులదే అన్నారు. పోలీస్ ఔట్ పోస్టు లేకపోవడం వలన ఇలాంటి దాడులకు గురి కావాల్సి వస్తుందని తెలిపారు. ఎంసిఎచ్ హాస్పిటల్ , జిల్లా ఆసుపత్రిలలో ఔట్‌పోస్టు ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. గాయపడిన సెక్యూరిటీ స్వప్న కు మెరుగైన వైద్యం అం దిం చాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకో వాలని కోరారు. ఈసంఘటనపై వైద్యాధికారులు స్పందించకపోతే సీఐటీయూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈకార్య క్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు గంగరబోయిన మల్లేష్ రాజ్, ఏ రమేష్ లు తదితరులు పాల్గొన్నారు.



ఔషధ కంపెనీపై క్రిమినల్ కేసు నమోదు

నవతెలంగాణ -జనగామ కలెక్టరేట్

జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ అధిక ధరలను ముద్రించి విక్రయిస్తున్న ఔషధ కంపెనీపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు జిల్లా ఔషధ తనిఖీ అధికారి ఏ.బాలకృష్ణ గురువారం తెలిపారు. ఔషధ నియంత్రణ శాఖ వరంగల్ సహాయ సంచాలకులు డాక్టర్ రాజ్యలక్ష్మి, భూపాలపల్లి అధికారి పావని కలిసి నిర్వహించిన దాడులలో హిమాచల్ ప్రదేశ్ కు చెందిన కార్ బాక్స్ అనే ఫార్మాస్యూటికల్ కంపెనీ ఇట్రాజిల్ 200 క్యాప్సిల్ ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా ముద్రించి మార్కెట్ చేస్తున్నట్లు గుర్తించి సదర్ కంపెనీపై ఔషధ ధరల నియంత్రణ చట్టం 2013 పారా 14 (1), 14 (2) ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి ఇట్రాకిల్ 200 సీజ్ చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం 24 రూపాయలు ఉండగా కంపెనీ 29 నుంచి మార్కెటింగ్ చేస్తుందని, కేసును అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు జనగామ కు సమర్పించినట్లు తెలిపారు.

సెంట్రల్ యూనివర్సిటీ వీసీ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-జనగామ



విద్యార్థుల ఉపకార వేతనాలు హక్కుల కోసం ప్రశ్నించి నిరసన తెలియజేసిన విద్యార్థులను సస్పెండ్ చేసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ దిష్టిబొమ్మను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం జనగామ జిల్లా కేంద్రంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ లో వీసీ గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసన తెలియజేసినందుకుగాను, విద్యార్థుల చేత ఎన్నుకోబడ్డ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్, మాజీ విద్యార్థి సంఘం నాయకులను , ఎస్ ఎఫ్ ఐ నాయకులను మొత్తం ఐదుగురిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేసినందుకు నిరసనగా వీసీ దిష్టిబొమ్మ దగ్ధం చేసినట్లు తెలిపారు. సస్పెన్షన్ కాబడ్డ ఈ ఐదుగురు నిరుపేద, అట్టడుగు వర్గాల కుటుంబానికి చెందిన వారన్నారు. విద్యార్థులపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పొదలలవ కుమార్, మామీడల రమేష్, ఆర్య విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

మృతురాలికి కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-తరిగొప్పుల:

మండల పరిధిలోని అక్క రాజు పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బామండ్లపల్లి, ఉప్పలమ్మ, కుటుంబాన్ని గ్రామానికి చెందిన యూనిట్ యూత్ అసోసియేషన్ సభ్యులు మృతురాలి కుటుంబాన్ని గురువారం పరామర్శించి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మంచినీళ్ల రాకేష్, కరుణాకర్, రజినీకాంత్, రాజ్ కుమార్, రవికుమార్, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పూర్వ విద్యార్థి వంట సామాగ్రి అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని గ్రామ పూర్వ విద్యార్థులైన రామచంద్రపురం గ్రామానికి చెందిన ఆముదాల భూపాల్ రెడ్డి గ్రామ పాఠశాలకు మధ్యాహ్న భోజనం వారికి, ఉపాధ్యాయులకు, వంట కొరకు గ్యాస్ స్టవ్ ను అలాగే గ్యాస్ సిలిండర్‌లను డొనేట్ చేశారు. వారికి విద్యార్థుల తరఫున ఉపాధ్యాయులు, వంట సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆముదాల భూపాల్ రెడ్డి, గొట్టి చంద్రం, అనసూయ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శామ్యోహన్ రాజు, ఉపాధ్యాయులు ఐలయ్య, ఉషారాణి, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు చేస్తే చర్యలు

నవతెలంగాణ- లింగాలఘనపురం

కిరాణషాపు లో ప్రభుత్వ నిషేదింత పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ రాజు హెచ్చరించారు. గురువారం మండలంలోని నెల్లుట్ల గ్రామ చౌరస్తాలో పెట్రొలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో జనగామ కు చెందిన విక్రమ్ సింగ్ రాజ్ షాపు వద్ద ప్రభుత్వ నిషేదించిన పొగాకు ఉత్పత్తుల దొరికాయి. దీంతో ఎక్కడ కొనుగోలు చేసావు అడుగగా గ్రామంలో కిరాణ షాపులో కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆర్యవైశ్య వనమాల చక్రపాణి కిరాణ షాప్‌లో తనిఖీ లు చేయగా పొగాకు ఉత్పత్తుల అంబర్, ఆర్ఆర్, కేశవ్, సాగర్, పాన్ బహార్, గుట్కా లభించాయని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
5
శుక్రవారం | జూన్ 28, 2024 | www.navatelangana.com

డ్రైనేజీలలో పూడిక తీయండి: మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-మహబూబాబాద్



రాబోయే వర్షాకాలంలో డ్రైనేజీలు పొంగిపోయి రోడ్లపై గృహాల్లోకి మురికి నీరు రాకుండా ఉండాలంటే డ్రైనేజీలో పూడిక తీయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు గురువారం రామ్మోహన్ రెడ్డి మహబూబాబాద్ పట్టణంలోని 11వ వార్డులో గల ప్రధాన డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని రైల్వే గేట్ రోడ్డు, ఈద్గా బజారు, భవానీ నగర్ లలో తిరుగుతూ మెయిన్ రోడ్డు నుండి వెళ్ళే ప్రధాన డ్రైనేజీని పరిశీలించి నీరు సుజావుగా వెళ్లేందుకు చెత్తను తొలగించి పూడిక తీయాలని మరియు డ్రెయినేజీపై వ్యర్థాలను తొలగించాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ గుగులోత్ బాలు నాయక్ , ఏ.ఈ సురేష్ , టీ.పీ.ఎస్ ప్రవీణ్ , శానిటరీ ఇన్స్పెక్టర్ రాజేష్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలి: ఎస్పీ

నవతెలంగాణ-గార్ల



శాంతి భద్రతల నిర్వహణలో పోలీసులు ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అవలంబిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని జిల్లా ఎస్పీ కె.సుధీర్ రామనాథ్ కేకన్ అన్నారు. స్థానిక రక్షకభట నిలయాన్ని గురువారం జిల్లా ఎస్పీ రామనాథ్ కేకన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషను లో ఉన్న రికార్డు లను పరిశీలించి పోలీసులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని, నేరాలను నియంత్రించేందుకు నిరంతరం కృషి చేయాలని, పోలీసు స్టేషను కు వచ్చే పిర్యాదు దారుల పట్ల స్నేహపూర్వకంగా ఉండాలని పోలీసులకు సూచించారు. పోలీసు స్టేషను నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసు స్టేషను తనిఖీ నిమిత్తం వచ్చిన జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ కు పోలీసు లు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. పోలీసు స్టేషను తనిఖీ చేసిన వారిలో డి ఎస్పీ తిరుపతి రావు,గార్ల-బయ్యారం సిఐ రవికుమార్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకూడదు: ఐటీడీఏ పీవో

నవతెలంగాణ-మహబూబాబాద్/గూడూరు

గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న బాల బాలికలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా చూడాలని ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా అన్నారు గురువారం ఆమె మహబూబాబాద్ లోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, ముత్యాలమ్మ గూడెం గ్రామంలోని ఆశ్రమం బాలికల ఉన్నత పాఠశాలలో గూడూరు మండలంలోని దామరవంచ గిరిజన సంక్షేమ అప్‌గ్రేడ్ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. బాల బాలికలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు కిచెన్ షెడ్లను డైనింగ్ హాలను త్రాగునీటి నిర్వహణ ఆర్ఓ ప్లాంట్ ను పరిశీలించారు పాఠశాల ఆవరణలో ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు పైకప్పు తాగునీటి లీకేజీలను వెంటనే మరమ్మత్తు చేయాలన్నారు. తనిఖీ నిర్వహణలో భాగంగా విద్యార్థులతో సంభాషించారు. అందించబడుతున్న ఆహార నాణ్యత ప్రమాణాలను పరిశీలించి బాగున్నాయని ధృవీకరించారు. అలాగే కిచెన్ షెడ్ డైనింగ్ హాల్ ప్రాంతాలైన- తాగునీటి నిర్వహణ సమస్యల కోసం ప్లాంట్లను పరిశీలించారు. తరగతి గది డార్మిటరీ లలో లైట్లు మరియు ఫ్యాన్లను పరిశీలించారు. సంస్థల్లో కొనసాగుతున్న మరమ్మత్తు పనులే కాకుండా, ఏదైనా బ్యాలెన్స్ పని ఉంటే, దానిని అవసరానికి అనుగుణంగా పూర్తి చేయాలాన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ఎర్రయ్య ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి, ఏ టి డబ్ల్యూ సత్యవతి పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం తేవాలి

డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ-గూడూరు



భారతదేశవ్యాప్తంగా వ్యవసాయ రంగం మీద ఆధారపడ్డ కూలీలకు సమగ్ర వేతన చట్టం తేవాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ప్రజామహబూబాబాద్ డివిజన్ నాయకులు వీరెల్లి మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం గూడూరు మండలం అధ్యక్షులు పెద్ద కాసు కోరుమల్లు అన్నారు. గురువారం గూడూరు డిప్యూటీ తహసీల్దార్ కోమలకి వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ 14 కోట్ల మంది గా ఉన్న వ్యవసాయ కూలీలకు మెరుగైన వేతన చట్టం కావాలని ఎన్నో పోరాటాలు నిర్వహించిన అధికారంలో ఉన్న పార్టీలు అమలు చేయడం లేదన్నారు వ వ్యవసాయ కూలీలు పట్టణాలకు వలసలు పోకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన వేతనాలు సరిగా అందక రకరకాల కారణాలతో ఆ పథకాన్ని రద్దు చేయడానికి మోడీ సర్కార్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు 300 రోజుల పరిధినాలతో రోజుకు 600 కూలీ గిట్టుబాటు అయ్యే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో సవరణలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డూరి బ్రహ్మాచారి,ఎర్రబెల్లి రాజు, వెంకటయ్య, వీరన్న, వెంకన్న కిరణ్, బద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అనుమతులు ఉంటేనే ఆసుపత్రులు నిర్వహించాలి

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణంలో నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్ లు అన్ని ప్రభుత్వ అనుమతులు తీసుకున్న తర్వాతనే నిర్వహించాలని, లేనిచో చట్టప రమైన చర్యలు తీసుకో బడతాయని తొర్రూరు డిప్యూటీ డీఎంహెచ్‌వో మురళీధర్ అన్నారు. గురువారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు పట్టణంలో తొర్రూరు లో నోద హాస్పిటల్, సుప్రీత హాస్పిటల్స్ ను, విజయలక్ష్మి క్లినిక్ అండ్ డయాగ్నస్టిక్స్ మరియు మాతశ్రీ డయాగ్నస్టిక్స్ ను తనిఖీ చేశా చేశామని తెలిపారు. ఇందులో భాగంగా మాతశ్రీ డయాగ్నస్టిక్స్ ను అనుమతి లేకుండా నడుపుతున్నందుకు గాను నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు ధరల పట్టికను, డాక్టర్ల వివరాలను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెజర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రమాణాలను పాటించాలని లేనియెడల చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమం లో డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారిపైనే పాత ఇనుము దుకాణం

వాహనదారులకు తప్పని ఇక్కట్లు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు



నవతెలంగాణ-మరిపెడ

అసలే ఇరుకు రోడ్లు.. రెండు ప్రధాన జాతీయ రహదారులకు రాకపోకలు ఇబ్బందులు కలిగిస్తూ వాహనదారులను పరేషాన్ గురిచేస్తున్న వైనం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పట్టణంలో నెలకొంది. మరిపెడ (బంగ్లా) మీదుగా ఎల్లంపేట టూ నకిరేకల్ 365 జాతీయ రహదారి, వరంగల్ టు ఖమ్మం 563 జాతీయ రహదారులు వెళ్తున్నాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న తెలిసిందే రాజీవ్ గాంధీ సెంటర్ నుండి కార్గిల్ సెంటర్ వరకు పట్టణంలోని మెయిన్ రోడ్డు పైకి చిరు వ్యాపారులు తోపుడు బండ్లు రోడ్లపై పెట్టుకుంటుండగా, అడిగే వారు లేకపోవడంతో వాళ్ల దుకాణాలు రోడ్లపైనే నిలుస్తున్నాయి. దీంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా అత్యంత రద్దీగా ఉండే కార్గిల్ సెంటర్‌లో ఏర్పాటు చేసి పాత ఇనుప సామాన్ల దుకాణానికి సంబంధించి సామాన్లు రోడ్డుపైకి ఉండటంతో మరింత ఇబ్బంది కలుగుతోంది. ఆ చుట్టు పక్కల ఉన్న దుకాణాలకు వచ్చిన వాహనదారులు రోడ్డుపైకి సామాన్లు ఉండటంతో రోడ్డుపైనే పార్కింగ్ చేసి వెళ్తున్నారు. దీంతో వేగంగా వచ్చే వాహనాలు ప్రమాదాల బారిన పడే అవకాశం పొంచిఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంత విచ్చల విడిగా జాతీయ రహదారులపై ప్రమాదకరంగా దుకాణాలు నిర్వహిస్తున్నా మునిసిపల్ అధికారులు పట్టించుకోకపోవటంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారుల స్పందించి రోడ్డుపైకి ఉన్న వర్తక సముదాయాలపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

టెండర్లలో కాంట్రాక్టర్ల హవా.. !

మైనారిటీస్ గురుకులాలలో ఆ కాంట్రాక్టర్లదే రాజ్యం..

ఏళ్లుగా పాతుకొనిపోయిన కాంట్రాక్టర్లు.

బినామీలతో టెండర్ దక్కించుకుంటున్న కాంట్రాక్టు ముదుర్లు.

కొనుగోలు కమిటీలో చీఫ్ వార్డెన్లకు,

డిప్యూటీ వార్డన్లకు దక్కని ప్రాధాన్యత..

ఈ-టెండర్ పెట్టాలంటున్న ప్రజలు

నవతెలంగాణ- వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మైనారిటీస్ గురుకులాల కు కిరాణా సరుకులు కూరగాయలు చికెన్, పండ్లు, గుడ్లు టెండర్లను దక్కించుకోవడంలో ఆ కాంట్రాక్టర్లతో పాటు , ఆ శాఖ అధికారులు, సిబ్బంది బాగోతం మూడు పువ్వులు... ఆరు కాయలుగా విరాజిల్లుతున్నట్లు సమాచారం. సాంఘిక సంక్షేమ శాఖ, మైనార్టీ గురుకుల సంక్షేమ శాఖ, ఇలా శాఖ ఏదైనా సరే వీరు టెండర్లు వేశారంటే... దక్కినట్టే. ఫలితంగా కొందరే తమ పలుకుబడి, భారీ నజరానాలతో అధికారులను , శాఖ ఆఫీసు సిబ్బందిని మభ్యపెట్టి టెండర్లు దక్కించుకుంటూ కొన్ని ఏండ్లుగా పాతుకుని పోయి, ఎవ్వరికి అనుమానం రాకుండా, సబ్ కాంట్రాక్టర్ గా కూడా అవతారమెత్తి ఏ రకంగానూ ఏవరికి దొరకకుండా చేతికి అందినంత వరకు టెండర్లను అందినట్టుగా మస్తుగా దండుకుంటూ రింగ్ ఏర్పాటు చేసుకుని సామాన్యులుగా ఉంటూ కుబేరులుగా ఎదుగుతున్నట్లు తెలుస్తున్నది. తమ టెండర్లకు అడ్డు వచ్చే వారిని నయానోభయానో తప్పించడం వీరికి వెన్నతో పెట్టిన విద్య. అంతకు లొంగకపోతే ఏదో ఒక టెండర్ ను వారికి అంటగట్టి ఆ తదుపరి తిరిగి వేరే ఇతర మార్గంలో వారే దక్కించుకుంటున్నారట. ఇట్టి వ్యవహారంలో వీరు ఆరితేరడంతో,ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ టెండర్లను దక్కించుకుంటున్నారని తమరికి అవకాశం రాకుండా అడ్డుపడుతున్నారని ఇతర టెండర్ దారులు వాపోతున్నారు.టెండర్లు ఖరారు జరిగేటప్పుడు కొత్తవారిని ఆఫీసు సిబ్బందితో కలిసి బురిడీ కొట్టించడంలోను, రికార్డులను తమకు అనుకూలంగా తయారు చేయించుకోవడంలో ఈ కాంట్రాక్టర్లు సిద్ధహస్తులని తెలుస్తున్నది. ఫలితంగానే అన్ని గురుకులాలలో వీరే లేదంటే వీరి బినామీలే టెండర్లు దక్కించుకుంటూ కొన్ని సంవత్సరాలుగా ఆశాఖలో కాంట్రాక్టర్లుగా కొనసాగుతూ కుబేరులుగా మారిపోయినారని తెలుస్తున్నది. ఎవరికి అనుమానం రాకుండా ఉండుటకై బినామీలతో వీరే టెండర్లను దక్కించుకుంటూ సబ్ కాంట్రాక్టర్ అవతారంలో ప్రత్యక్షం కావడం వీరి ప్రత్యేకత. ప్రతిసారి వారికే సంబంధిత శాఖ నుండి టెండర్లు ఎలా దక్కుతున్నాయనేది అంతుచిక్కని విషయం. దీనికి సంబంధిత శాఖ అధికారులకే సమాధానం తెలిసి ఉండాలి.



మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా తొర్రూరు, డోర్నకల్ జిల్లా కేంద్రమైన మహ బాబాబాద్‌ల యందు మొత్తము మూడు మైనారిటీస్ గురుకుల పాఠశాలలు, కళాశాలలు కలవు. పాఠశాల టెండర్ ను దక్కించుకున్న కాంట్రాక్టర్ ఏ కళాశాలకు కూడా కేటాయించడం మహబూబాబాద్ మైనారిటీ శాఖలో ఆనవాయితీగా వస్తున్న ప్రక్రియ. వస్తున్న విమర్శలను పక్క త్రోవ పట్టించడానికి అధికారులు స్థానిక కాంట్రాక్టర్లకే ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ అంతర్గతంగా దీని వెనుక స్థానిక టెండర్ దారునితో లాలూచీ పడటంతో శాఖ అధికారులతో పాటు అట్టి శాఖ సిబ్బందికి కూడా సంబంధిత కాంట్రాక్టర్ల "పెద్దరాయుడు" గుట్టు చప్పుడు కాకుండా మధ్య మార్గంగా భారీ నజరానాలు అందజేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

గత ఏడాది కూరగాయల టెండర్ పొందిన వ్యక్తి బ్లాక్ లిస్టులో ఉన్నాడని తెలుసుకున్న అధికారులు, అసమ్మతిని తెలపటంతో అతనికి మేనల్లుడైన యువకుడిని రంగంలోకి దింపి అతనికే టెండర్ ఖరారయ్యేటట్టు కాంట్రాక్టర్ తమ మార్క్ ను చూపినట్టుగా చెప్పుకుంటున్నారు. కూరగాయల సరఫరాలో, జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలుర జూనియర్ కళాశాల అప్పటి ఔట్ సోర్సింగ్ ప్రిన్సిపల్ అసంతృప్తిని తెలపడంతో, ప్రిన్సిపల్‌తో కాంట్రాక్టర్లు గొడవపడగా ఆ వివాదం ముదిరి సదరు ప్రిన్సిపాల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడానికి సిద్ధం అవగా, విషయం తెలుసుకున్న జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి, టీమ్రీస్, ఆర్ఎల్‌సి విజిలెన్స్ అధికారులతో కలిసి వివాదం సద్దుమణిగినట్టు విశ్వసనీయ సమాచారం. చికెన్ టెండర్ ఖరారులో కూడా చాలా రోజుల వరకు వివాదం నడిచినట్టు తెలుస్తున్నది. అందిన సమాచారం ప్రకారం... ఒక చికెన్ టెండర్ దారుడు పేపర్ రేటు కంటే 20 శాతం తక్కువకు టెండర్ వేయగా అతనిని కాదంటూ 20 రూపాయలు తక్కువగా వేసిన వారికి టెండర్ ఖరారు చేయడంతో వివాదం మొదలైనట్లు తెలుస్తున్నది.వరంగల్ కేంద్రంగా కిరాణం వ్యాపారం చేసే బడా కాంట్రాక్టర్ ప్రతి సంవత్సరం కిరాణం సరుకుల సరఫరాకు టెండర్ వేసి కాంట్రాక్ట్ పొందుతున్నట్టు సమాచారం.. వివాదరహితునిగా ఉండటం ఇతని ప్రత్యేకత.కాంట్రాక్టర్ల సూచనల మేరకే ప్రొసీడింగ్స్‌ను మైనార్టీ సంక్షేమ శాఖ సిబ్బంది తయారు చేయడం వల్ల తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ విద్యా సొసైటీ లక్షలాది రూపాయలు నష్టపోతున్నట్లు కొందరు విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ ఉమ్మడి వరంగల్ జిల్లా టీమ్రీస్ సొసైటీ సమన్వయకర్త మౌనంగా ఉండడం, టెండర్ ఖరారు చేసే సమయంలో వివిధ కారణాలు చెబుతూ హాజరు కాకపోవడం అనేక విమర్శలకు తావిస్తున్నదని అంటున్నారు

కొనుగోలు కమిటీలో సభ్యులైన చీఫ్ వార్డెన్ గా అధికారమున్న మైనారిటీస్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్‌కు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అప్పటికప్పుడే నామమాత్రంగా సమాచారాన్ని ఇవ్వడం వల్ల గత సంవత్సరం వారి ఆర్ఎల్‌సి గైర్హాజరులోనే టెండర్లు ఖరారు కాగా గత విద్యా సంవత్సరం డోర్నకల్ పట్టణంలోని మైనారిటీస్ పాఠశాల, కళాశాలకు ఎటువంటి టెండర్ ఖరారు కాకుండానే విద్యా సంవత్సరం పూర్తి కావడం చెప్పుకోదగిన అంశం. కొనుగోలు కమిటీలో టెండర్ ఖరారు సమయంలో చీఫ్ వార్డెన్లకు కూడా సముచిత స్థానాన్ని కల్పించడం ద్వారా టెండర్లు వేసే కాంట్రాక్టర్ల పనితనాన్ని సదరు వార్డెన్లు అధికారులకు తెలియ చెప్పడానికి అవకాశం ఉండడంతో వాస్తవాలు కన్వీనర్ కు తెలుస్తాయని, కాబట్టే వారికి ఎటువంటి ఆహ్వానం ఇవ్వకుండా జిల్లా మైనారిటీ శాఖ ఉద్దేశపూర్వకంగా పక్కన పెడుతున్నట్టు తెలుస్తున్నది. అంతేకాకుండా కొందరు కాంట్రాక్టర్లు ఎటువంటి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ దాఖలు చేయకుండానే టెండర్లను దక్కించుకుంటున్నారని అయినా అధికారులు పట్టించుకోవటం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా తిరిగి వారికి అవకాశం కలిపిస్తుండడం వెనుక మతలబు ఏమిటో ఆ అధికారులకే తెలియాలి. అధికారుల పనితీరు మారనంత కాలం టెండర్ ఖరారులో ఆ కాంట్రాక్టర్లు తమ హవాను కొనసాగిస్తున్నారని తెలుస్తున్నది. ఈ మొత్తం వ్యవహారాన్ని పర్యవేక్షించాల్సిన తెలంగాణ మైనారిటీ విద్యాసంస్థల ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయకర్త (ఆర్ఎల్‌సి), జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అడుగుజాడల్లో నడుస్తూ ఈ వ్యవహారాన్ని చూసి చూడనట్టు ఉంటున్నారని తెలుస్తున్నది. ఫలితంగా సంస్థకు లక్షలాది రూపాయల నష్టం జరుగుతున్నట్టు తెలియవస్తున్నది. టెండర్ ప్రక్రియను వీడియోగ్రఫీ చేయాలనే డిమాండ్ ఊపందుకుంటున్నది. ఇకనైనా దీనికి చెక్ పెట్టాలంటే ఈ-టెండర్ విధానాన్ని అమలు చేసి, కొత్తవారికి అవకాశాలు ఇవ్వడం ద్వారా నాణ్యమైన ప్రొవిజన్స్ సరఫరా కావడంతో నాణ్యమైన భోజనం, పేద మధ్యతరగతి విద్యార్థులకు లభ్యమవుతుందని, అంతేగాక ఫుడ్ పాయిజన్ కేసులకు కూడా ఫుల్ స్టాప్ పెట్టవచ్చునని అనుభవజ్ఞులు చెబుతున్నారు.

పంచాయతీ కార్యదర్శికి న్యాయం చేయాలి



రాష్ట్ర గిరిజన సంఘం జిల్లా నాయకుడు కిషన్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ

జిల్లాలో పెద్ద అధికారులు చేసిన తప్పులకు చిన్నపాటి ఉద్యోగులను బలి చేయటం సరికాదని, బలపాల వెంచర్ విషయంలో సమగ్ర విచారణ జరిపి అవినీతి చేసిన అధికారులను శిక్షించి కార్యదర్శికి న్యాయం చేయాలని రాష్ట్ర గిరిజన సంఘం జిల్లా నాయకుడు కిషన్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం కురవి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బలపాలలో 60ఎకరాల వ్యవసాయ భూమిలో వెంచర్ చేయకూడదని పంచాయతీ కార్యదర్శి రమేష్ సంబంధించిన అధికారులకు తెలియజేశాడన్నారు. కానీ కొంతమంది అధికారులు పట్టించుకోకుండా వెంచర్ కి పర్మిషన్ ఇచ్చారని ఆరోపించారు. అయితే అదే వెంచర్లో ఇంటి నెంబర్ కేటాయించిన పంచాయతీ కార్యదర్శిని ఎలా కేటాయించారని పంచాయతీ కార్యదర్శి పై వేటు వేశారన్ని ప్రశ్నించారు. వెంచర్లు వేసే సమయంలో పంచాయతీ కార్యదర్శి, సంబంధించిన అధికారులు, ఎమ్మార్వో, డిపిఓ, డి ఎల్ పి ఓ, ఎంపీడీవో, మహబూబాబాద్ సబ్ రిజిస్టర్ కు ఎంపీఓ ద్వారా సమాచారం ఇచ్చారని, అప్పుడు అధికారులు, వెంచర్ కి పర్మిషన్ ఇచ్చి, గ్రామపంచాయతీ ద్వారా తీర్మానం తీసుకొని బలపాల వెంచర్ లో కడుతున్న ఇళ్లకు హౌస్ నెంబర్ కేటాయించాలని, ఇదే అధికారులు చెప్పి, మరలా ఇదే అధికారులు, పంచాయతీ కార్యదర్శి, బలపాల వెంచర్లో ఇంటి నెంబర్ కేటాయించినందుకు వీధిలో నుంచి తొలంగించటం సమంజసం కాదన్నారు. పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి తొలగించి 18 నెలలు అయినా అధికారులకు విన్నవించినా మళ్లీ వీధిలోకి తీసుకుంటామని మాటలుచెబుతూ దాటవేస్తున్నారన్నారు. అవినీతికి పాల్పడ్డ, డిపిఓ, డి ఎల్ పి ఓ, ఎంపీడీవో, ఎంపీ ఓ, వీరిపై సమగ్ర విచారణ జరిపి, పంచాయతీ కార్యదర్శి రమేష్ ని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు బలపాలలో అసలు ఏమి జరుగుతుందో రెవెన్యూ అధికారులు, సంబంధించిన అధికారులు, ప్రభుత్వ భూమిని, ఆక్రమించుకుంటున్న, వారిపై, చెరువు, గుట్టను అక్రమించుకుంటున్న, భూమాపియా పై సమగ్ర విచారణ జరపాలన్నారు. లేని పక్షంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం కురవి మండల అధ్యక్షులు భానుతు దేవానాయక్, ముని, గూగులోత్ హిమ్లా నాయక్, వెంకన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం..

నవతెలంగాణ -మరిపెడ

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరిపెడ లో అతిథి అధ్యాపకుల నియమాకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. కవిత గురువారం ప్రకటలో తెలిపారు. ఖాళీల వివరాలు తెలుగు-1, ఇంగ్లీష్-1, అర్థశాస్త్రం-1, వాణిజ్యశాస్త్రం -2, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ -1 పై సబ్జెక్టులో సంబంధిత పీజీలో 55 శాతం ఓసి, బిసిలకు, 50 శాతం ఎస్సీ, ఎస్టి లకు మార్కులు కలిగి ఉండాలి. నీట్/సెట్/స్లేట్, పిహెచ్ డి బోధన అనుభవం కలిగినవారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తును జులై 2 మంగళవారం సాయంత్రం 4: 30 గంటల వరకు కళాశాలలో సమర్పించాలని ఆమె కోరారు. జులై 8వతేదీన 10.30 గంటలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ (నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల) లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

ప్రతి విద్యార్థి ఉన్నంత స్థాయికి ఎదగాలి

ఉపాధ్యాయుడు యాకేందర్‌ను అభినందించిన ఉపాధ్యాయ బృందం



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మునిగల వీడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ఉన్నంత స్థాయికి ఎదగడమే నా లక్ష్యమని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు పెనుగొండ యాకేందర్ తెలిపారు. గురువారం తన సొంత ఖర్చు లతో రూ.పదివేల విలువ గల పలకలు పుస్తకాలు రాత సామాగ్రి నీ విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోయిని రవీందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మండలంలోని మునిగల వీడు ప్రభుత్వ పాఠశాల చదువుతున్న ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉద్దేశంతో ఈ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న పెనుగొండ యాకేందర్ ప్రతి సంవత్సరం తన సొంత ఖర్చులు రూ.పదివేలతో ప్రతి విద్యార్థి రాసుకోవడానికి చదువుకోవడానికి అన్ని విధాలుగా విద్యాపరంగా అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో తాను ఎన్నో సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల విద్యా అభివద్ధికి ప్రతి సంవత్సరం అందిస్తున్నాడని అన్నారు. ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థికి పాఠ్యపుస్తకాల ఇతర మెటీరియల్ అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్నారు. ఈ సందర్భంగా అతని పాఠశాల బృందం గ్రామస్తులు అతని అభినందించినట్లు తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు గ్రామస్తులు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరినట్లుతెలిపారు ఈకార్యక్రమంలో ఆ పాఠశాల బందం రహిమతున్నీసా, రమేష్, వెంకటయ్య, వెంకటరమణ, మధు తదితరులు పాల్గొన్నారు.

అర్చకుల సమస్యలపై పోరాడుదాం

అర్చకుల మండల సంఘం నాయకులు: రమణ శర్మ

నవతెలంగాణ-దంతాలపల్లి



అర్చకుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని అర్చకుల సంఘం మండల నాయకులు రమణ శర్మ మండలంలో ధూప దీప నైవేద్య సంఘం అర్చకులు వివిధ మండలాలైన మరిపెడ నరసింహులపేట, దంతాలపల్లి, చిన్న గూడూరు, తొర్రూరు ,పెద్దవంగర, మండలాల్లో విస్తత స్థాయి సమావేశము నిర్వహించడం జరిగినది కష్ణమాచార్యులు అధ్యక్షతన మండల బాధ్యులుగా పోలంపల్లి రమణ శర్మ బొడ్డుపల్లి మహేష్ కుమార్ లను నూతనంగా నియమించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకటేశ్వరాచారి, శేఖర్, రఘురాం శర్మ, సాయి, శ్రీశర్మ, మధు, దేవేందర్, సాధు, బి.నవీన కుమార్, చంద్రశేఖర్ ఫణి కుమార్, గీతా చారి సంపత్ కుమార్ చార్యులు, భాస్కరాచారి అర్చకుల సమస్యలు ఆర్థిక వనరులపై చర్చలు జరిపారు. అర్చకుల అభివృద్ధి కై పలు తీర్మాణాలు చేశారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-దంతాలపల్లి



దంతాలపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసినటువంటి టిపిటిఎఫ్ నరసింహుల పేట, దంతాలపల్లి మం డలాల్లో ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన చేసి పదోన్నతి పై ఇతర పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం మెమెంటు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో దంతాలపల్లి టిపిటి ఎఫ్ మండల అధ్యక్షుడు తాళ్లూరి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస్, నరసింహుల పేట మండల అధ్యక్షులు వి. వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి కాంతి కుమార్, ముఖ్యఅతిథిగా మహబూబాద్ టి పి టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, జింకల వెంకట నరసయ్య, సురేందర్ గుప్తా, కొండ రమేష్, బిక్షం, రామలింగం, రవీంద్ర చారి, పద్మావతి మేడం బొమ్మ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలయేసు నూతన దేవాలయ ప్రతిష్ఠామహోత్సవం



నవతెలంగాణ-గార్ల

స్థానిక బాలభవన్ ఆర్ఫనేజ్ ఆర్ సియం చర్చి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన బాల యేసు నూతన దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవాన్ని విచారణ సంఘం అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రతిష్ఠాపకులు, ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్, ఎంఎస్ఎఫ్ఎస్ విశాఖపట్నం మండలాధిపతి బవిరి సురేష్ బాబు లతో కలిసి నూతన దేవాలయ ప్రతిష్ఠామహోత్సవ దివ్య పూజ బలిని ఇతర గురువులతో కలిసి సమర్పించారు.అనంతరం చర్చి లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఆరాధాన గీతాలను ఆలపించారు.ఈ సందర్భంగా నూతన ఆలయ ప్రతిష్ఠాపన కు వచ్చిన పీఠాధిపతులకు గార్ల గ్రామ చివర నుండి క్రైస్తవ సోదరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గార్ల విచారణ గురువు దిలీప్ కుమార్, సహయ గురువు హరీష్, నిర్మల స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జీస్సీ, కరస్పాండెంట్ సిస్టర్ మెర్సి, సిస్టర్స్ కొచ్చు తెరిసా, జర్లిన్, జీన,లిస్సి, క్రైస్తవ సోదరులు, విచారణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీ వీసీని తొలగించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



బిజేపి కార్యకర్తలగా వ్యవహరిస్తున్న హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ వీసీ ని తొలగించాలని ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు.. గురువారం మహబూబాబాద్ లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీసీ దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు.. .ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతి బసు, బానోత్ సింహాద్రి, గుండ్ల రాకేష్, రాజేష్, మహేష్, నవీన్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై తనిఖీలు

నవతెలంగాణ-గంగారం



గంగారం మండల కేంద్రంలోని రైతు ఆగ్రోస్ సేవా కేంద్రం, వెంకటేశ్వర సీడ్స్, కుమట్లగూడెంలోని శ్రీ లక్ష్మీ సీడ్స్, శ్రీకృష్ణ సీడ్స్, రైతు ఆగ్రోస్ సేవా కేంద్రాలలో మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.అభిమన్యు గురువారం ఎరువుల దుకాణాలపై కుమ్మర తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలలో భాగంగా ఫార్మా డీటెయిల్స్ రిజిస్టర్స్, ఇన్వాయిస్ బిల్స్, క్యాష్ బిల్స్, స్టార్ బోర్డ్, ప్రెస్ బోర్డ్స్, జియో టి సర్టిఫికెట్లు పరిశీలించారు ఏ కంపెనీ నుంచి ఎక్కడ నుండి సీడ్స్ వచ్చాయని క్షుణంగా పరిశీలించారు ఈ సందర్భంగా గంగారం మండలం ఇన్చార్జి ఏవో జక్కుల ఉదయ్ మండలంలోని విత్తన డీలర్లు నియమ నిబంధనను పాటించాలని లేనియెడల షాప్ లైసెన్స్ రద్దు చేస్తామని డీలర్లకు సూచనలు తెలియజేశారు.

6
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం జూన్ 28, 2024 www.navatelangana.com

ఆపన్న సమయంలో అండగా ఉంటా

జాతీయ మిర్చి టాస్క్‌ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

తన అవసరం ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఆపద వేళ అండగా ఉంటానని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్త చెట్టుపల్లి శ్రీధర్ కుటుంబానికి గురువారం రూ.పదివేలు, 50కిలోల బియ్యాన్ని సాయంగా అందించాడు.

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సహకారంతో ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలలో శ్రీధర్ కుటుంబానికి ప్రాధాన్యతను ఇస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో అకినేపల్లి మల్లారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ మోయునుద్దీన్, నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి, దూదినాల బాలకష్ణ, కటుకూరి శేషయ్య, లక్కీ వెంకన్న, తొండపు సంజీవరెడ్డి, శెట్టిపల్లి తాతయ్య, చౌదరి వెంకటేశ్వర, వెంకటేశ్వర్లు, వికాస్ అగ్రి ఫౌండేషన్ డైరెక్టర్లు శెట్టిపల్లి తిరుపతిరావు, నేలపట్ల శేషారెడ్డి, పూర్ణప్రసాద్ పాల్గొన్నారు.



పాఠశాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి శ్రీజ

నవతెలంగాణ-ములుగు

ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరు చేసిన అభివద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ వెంకటపూర్ మండలంలోని జవహర్ నగర్ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా సదరు పాఠశాలల్లో చేపట్టిన అభివద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ పెండింగ్ లో ఉన్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

అంగన్వాడి కేంద్రాల ఆధునీకరణకు నివేదికలు ఇవ్వాలి

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీజ, జిల్లా సంక్షేమాదికారి కార్యాలయంలో సిడిపిఒ లకు సూపర్వైజర్లకు గురువారం అంగన్వాడీ ఆధునీకరణ, త్రాగు నీరు , టాయిలెట్స్ నిర్మాణానికి సంబంధించి ఎక్కడెక్కడ అవసరం ఉన్నది వాటిని గుర్తించి నివేదిక తయారు చేసి ఇవ్వవలసినదిగా ఆదేశించారు. ప్రభుత్వం ఇందుకై నిధులను సమకూర్చినదని అత్యవసరంగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో 10అంగన్వాడీ కేంద్రాలు ఆధునీకరణకు, 100 కేంద్రాల్లో తాగు నీటి సౌకర్యం, 200టాయిలెట్స్ నిర్మాణానికి మంజూరయ్యాయి. అంగన్వాడీ చిన్నారులకు యూనిఫాం కుట్టించేందుకు మహిళా స్వయం సహాయక కేంద్రాలను గుర్తించి కుట్టిస్తున్నమన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణ లత లెనిన, సిడిపిఓ లు స్వాతి, శిరీష, మల్లీశ్వరి,హేమలత, ముతమ్మ, 4 ప్రాజెక్టుల సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్జాతీయ హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌కు ములుగు జిల్లా క్రీడాకారుడు ఎంపిక

నవతెలంగాణ-ములుగు

జిల్లాకు చెందిన హ్యాండ్ బాల్ క్రీడాకారుడు ఇండియన్ టీంకి ఎంపికైన బొమ్మరాజు శివాజీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అలాగనే జిల్లా క్రీడల అధికారి తులా రవి కూడా శివాజీని అభినందించారు. కోచ్ పర్వతాల కుమారస్వామి కలెక్టర్‌తో ములుగు జిల్లా నియమించినంక మొదటిసారిగా అంతర్జాతీయ స్థాయిలో ప్రజల ఎంపిక అవడం జరిగిందని, ఈ క్రీడాకారుడు జోర్డాన్ దేశంలో అమ్మాన్‌లో జరగబోయే అంతర్జాతీయ టోర్నమెంట్లో పాల్గొనడం జరుగుతుందని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు.

హామీలు అమలు చేయకుంటే ఆందోళన చేస్తాం

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాగటి చిన్న

నవతెలంగాణ-మంగపేట

ఎన్నికలవేళ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై గుప్పించిన హామీలను అమలు చేయకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాగటి చిన్న హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి హక్కుపత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణాలు మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని, పంట సాయం కూడా వెంటనే ఇవ్వాలని కోరారు. పాస్ పుస్తకాలు రాని రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ నిధులు ఏమీ అందడం లేదని, పట్టాదారుపాసుపుస్తకాలు లేని రైతులను గుర్తించి అందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గోదావరి నదిని ఆనుకుని ఉన్న పొదుమూరు కరకట్ట నిర్మాణానికి నిధులు మంజూరైన ఇంతవరకు పనులు పూర్తికాక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ అమలు పరచాలని, లేకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామని చిన్న హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు కుర్సం చిరంజీవి, మడ విజయ్ కుమార్, రవి ఉన్నారు.

జిల్లా సమగ్ర అభివద్ధి కోసం కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా సమగ్ర అభివద్ధి కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ , జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ పి.శ్రీజతో కలిసి ములుగు వెంకటాపూర్ గోవిందరావుపేట మండలాల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్థానిక వనరులు, సమస్యలు , ఎన్ని విధాలుగా జీవనోపాధి కల్పించే అవకాశాలు ఉన్నాయో, ప్రధాన సమస్యలు, స్థానిక యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం వంటి తదితర అంశాలపై సర్వే సమగ్రంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలకు జీవనోపాధి , చిన్నచిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ఎలాంటి ఆవశ్యకత ఉంటుందో తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు



వెంకటాపూర్ గోవిందరావుపేట్ మండలాల మండల స్పెషల్ ఆఫీసర్‌లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, మెడికల్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా టూరిజం హబ్ కోసం ప్రణాళికాలు సిద్ధం చేయాలి

జిల్లాను టూరిజం హబ్‌గా ఏర్పాటు చేయడానికి ప్రణాళికాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తన ఛాంబర్లో జిల్లాలోని పర్యాటక కేంద్రాలను అభివద్ధి చేయుటకుగాను జిల్లా టూరిజం మేనేజింగ్మెంట్ కమిటి ఏర్పాటు చేసి సమీక్ష సమావేశంను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గట్టమ్మ దేవాలయం, రామప్ప దేవాలయం, లక్నవరం, తాడ్వాయిలోని బ్లాక్ బెర్రీ ఇలాండ్, బొగత, మల్లూరు దేవాలయం, కిన్నెరసాని స్టాటింగ్ పాయింట్ ఐన లవ్వాల, ట్రిక్కింగ్ జిల్లాలో ఉన్న తదితర టూరిజం స్థలాలను గుర్తించి, జిల్లాలో ఉన్న టూరిజం స్థలాలను రూట్ మ్యాప్ కమిటి తయారు చేయాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో కొత్త ఆలోచనలతో 15 రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశం లో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఆర్ డి ఓ సత్యా పాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా టూరిజం అధికారి శివాజీ, పి ఆర్ ఈ ఈ అజయ్ కుమార్, ఇర్రిగేషన్ ఈ ఈ నారాయణ, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సూపర్ ఇండెంట్ శివ కుమార్, డిప్యూటీ ఎస్ ఓ లక్ష్మినారాయణ, టూరిజం ఏ ఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మేడారం, ఊరట్టం, కాల్వపల్లి గ్రామాల..

రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని మేడారం, ఊరట్టం, కాల్వపల్లి గ్రామపంచాయతీల రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జంగా వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్నం రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దొంతి జైపాల్‌రెడ్డి, కోశాధికారిగా వీరెల్లి సంపత్‌రెడ్డి, గౌరవాధ్యక్షులుగా అనంతరెడ్డి, సభ్యులు చిర్ర సంజీవరెడ్డి, వీరెల్లి మురళిరెడ్డి, సారంపల్లి రాజిరెడ్డి, కడారి మహేందర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు జంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజికవర్గంలోని పేదవారి కోసం సంక్షేమ పథకాల అమలు కోసం అధికారుల



దష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి నిరంతరం కషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రామాల రెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై కేంద్ర బృందం పరిశీలన

అధికారులకు, సిబ్బందికి సూచనలు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్,ఎన్హెచ్ఎం ద్వారా అమలు అవుతున్న జాతీయ కార్యక్రమాలను పరిశీలించేందుకు సెంట్రల్ టీం డాక్టర్ అనురాధ ముడోజు సీనియర్ రీజినల్ డైరెక్టర్, డాక్టర్ పర్వీన్ సుల్తానా గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై రెండు రోజులు పరిశీలించేందుకు విచ్చేశారు. వీరికి ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవీందర్ ,డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్ పరిశీలన బందాని ఆహ్వానించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్లతో పాటుగా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, సాంబయ్య డిపిఎంవో వారితో మొదటగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై చర్చించారు. జిల్లాలో కీటక జనిత వ్యాధులైన మలేరియా, ఫైలేరియా, డెంగు మొదలగు వ్యాధి నియంత్రణపై అమలవుతున్న తీరును గూర్చి సవివరంగా పరిశీలన బందం



తెలుసుకొన్నారు. అనంతరము జిల్లా ఆసుపత్రి ని సందర్శించారు. జిల్లా ఆస్పత్రిలో డాక్టర్ జగదీశ్వర్ సూపర్డెంట్ ఆసుపత్రిలో అమలు అవుతున్న కార్యక్రమాలు అన్నింటిని వివరించారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలు, ఆసుపత్రి లో నిర్వహించు కాన్పులకు సంబంధించిన వివరాలను, ఆసుపత్రిలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రము అందులో లభించు సౌకర్యాలు,ఐసీయూ వార్డ్, బ్లడ్ బ్యాంకు, సైకియాట్రిస్టు అందించు సేవలపై, వివరించారు. పాలియేటు కేర్ ద్వారా అందుతున్న దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సంబంధించిన సేవలను డాక్టర్ వినయ్ వివరాలు పరిశీలన బందానికి తెలిపారు. ఈ సమయంలో ఆస్పత్రిలోని రోగులను కూడా పరిశీలన బందం వారు పొందుతున్న సౌకర్యాలపై అడిగి తెలుసుకోన్నారు. అనంతరము గోవింద రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలన బందం సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాత శిశు సంరక్షణకు సంబంధించిన సేవలు ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి సేవలు గూర్చి సమీక్ష నిర్వహించారు.రికార్డ్స్, రిపోర్టులను కూడా తనిఖీ నిర్వహించారు. అసంక్రమిత వ్యాధులకు సంబంధించి, అందిస్తున్న సేవలు గురించి, వైద్యాధికారిని, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకోన్నారు. వైద్యాధికారి వైద్య సిబ్బందితో మాట్లాడారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు పట్ల అమలవుతున్న తీరును సమీక్షిస్తూ, వాటికి సంబంధించిన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పరిశీలన బందం వెంట ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, ఆయుష్ వైద్యాధికారి సునీత, మానిటరింగ్ సూపర్వైజర్స్ సంపత్ భాస్కర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి : ఎంపీపీ

నవతెలంగాణ-సంగెం

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందగట్ల కళావతి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం జరిగినది. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎంపీటీసీలు మల్లయ్య, సంపత్‌రెడ్డి మాట్లాడుతూ చెరువు తూములు సంగెం, గవిచర్ల గ్రామాలలోని చెడిపోయినవి, వాటిని వెంటేనే వర్షాలు పడక ముందే రిపేర్ చేయాలని ఐబీ అధికారులకు చెప్పారు. ఎంపీపీ మాట్లాడుతూ మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి ఐదేండ్లలో వరంగల్ జిల్లాలోనే సంగెం మండలాన్ని ముందు ఉంచారని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి రాబోవు రోజులలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీఓ రవీందర్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శుక్రవారం | జూన్ 28, 2024 | www.navatelangana.com

రాష్ట్ర క్రీడా పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-మరిపెడ



తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలలో 4వ తరగతిలో విద్యార్థుల ప్రవేశానికి కురవి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కురవి మండల స్థాయిలో గురువారం విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని కురవి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి వహీద్ చెప్పారు . ఈ కార్యక్రమంలో మొత్తము 30 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో నుండి చేగువేరా, అమత, మంజుల, మేఘమాల, కార్తీక్, అశ్విత, గాంధర్వికా ఏడుగురిని మాత్రమే జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని కురవి ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాగం వీరభద్రం చెప్పారు.ఈకార్యక్రమంలో కురవి మండల వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు ప్రేమ్ కుమార్, జ్యోతి, కాశీనాథ్, సునీల్, కమల్ కిషోర్ భారతి లు పాల్గొన్నారు.

విద్యాశాఖలో మహిళలపై వివక్ష.. దళిత మహిళా ఉపాధ్యాయులకు అన్యాయం..?



పదోన్నతులు కల్పించడంలో నిర్లక్ష్యం

ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఉన్నతాధికారులు

నవతెలంగాణ-మహబూబాబాద్

బావి భారత పౌరులను సన్మార్గంలో నడిపించే దళిత మహిళ ఉపాధ్యాయులకు విద్యాశాఖలో తీరని అన్యాయం జరిగింది ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పదోన్నతులలో జరిగిన అవకతవకలు మహిళా ఉపాధ్యాయులకు తీరని మనోవేదన మిగిల్చింది సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో చిన్ననాటి నుంచి అష్ట కష్టాలు పడి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన మహిళలకు తాము పని చేసే శాఖలోనే అన్యాయం జరగడం వారిని తీవ్ర మానసిక అశాంతికి గురి చేస్తుంది. ఈ నెల 18న ఆన్‌లైన్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పదోన్నతులలో రోస్టర్ పాయింట్ల ఆధారంగా మహిళా దళిత ఉపాధ్యాయురాలకు దక్కాల్సిన పదోన్నతులు దక్కకుండా పోయాయి విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా మహబూబాబాద్ జిల్లాలో 8 మంది దళిత మహిళ ఉపాధ్యాయురాలకు పదోన్నతులు దక్కలేదు. జిల్లా కలెక్టరేట్‌లో ఉన్న విద్యాశాఖ డిఈఓ కార్యాలయం సూపరింటెండెంట, డీఈవో నిర్లక్ష్యం మూలంగా రోస్టర్ పాయింట్లలో దళిత మహిళల ఉపాధ్యాయురాళ్లకు రావలసిన పదోన్నతులను పురుషులకు కేటాయించడం శోచనీయం.

దళిత ఉపాధ్యాయురాళ్లకు అన్యాయం..

జిల్లాలో రోస్టర్ పాయింట్ల ఆధారంగా 517 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు వచ్చి బదిలీలు జరిగాయి దళిత మహిళ ఉపాధ్యాయుల విషయంలో జిల్లా డీఈఓ కార్యాలయ అధికారుల నిర్లక్ష్యమూలంగా అనేక ఇబ్బందులు తలెత్తాయి. రోస్టర్ పాయింట్ లను కరెక్ట్ గా నమోదు చేయకపోవడం మూలంగా జిల్లాలో 8 దళిత మహిళా ఉపాధ్యాయులకు పదోన్నతి లభించకుండా పోయింది. ఎస్సీ మహిళలకు కేటాయించిన రోస్టర్ పాయింట్‌లో ఎస్సీ పురుషులకు ఇవ్వడం వలన మహిళలకు పదోన్నతి దక్కకుండా పోయింది. పదోన్నతి పొందిన దళిత మహిళ ఉపాధ్యాయులకు కోరుకున్న ప్రదేశం కాకుండా సుదూర ప్రాంతాలకు బదిలీ జరిగింది. సాంఘిక శాస్త్రం, జీవశాస్త్రం గణితశాస్త్రం పిఎస్ హెచ్ఎం పదోన్నతుల్లో ఎస్సీ మహిళా ఉపాధ్యాయులకు అన్యాయం జరిగింది..

పట్టించుకోని డీఈవో..

దళిత మహిళా ఉపాధ్యాయులు తమకు జరిగిన అన్యాయాన్ని డిఈఓ కార్యాలయంలో విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదు. డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదోన్నతిలో జరిగిన అన్యాయంపై ప్రశ్నించడానికి వెళ్లగా సూపరింటెండెంట్ అందుబాటులో లేరు డిఈఓ దృష్టికి విషయం చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదు ఈ విషయమై ప్రశ్నించడానికి మహిళా ఉపాధ్యాయులు డిఈఓ కార్యాలయం చుట్టూ తిరిగినా ఎవరు అందుబాటులో లేకుండా పోయారు

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

తమకు జరిగిన అన్యాయంపై ఈనెల 24వ తేదీన జిల్లా కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ లో దళిత మహిళ ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు అధికారులు ఫిర్యాదు పత్రాన్ని డీఈఓ కి ఇచ్చి సమస్య పరిష్కరించాలని మహిళలకు న్యాయం చేయాలని చెప్పినప్పటికీ డీఈఓ కార్యాలయ సిబ్బంది పట్టించుకోవడం లేదు. మహిళా ఉపాధ్యాయులు డిఈఓ కలెక్టరేట్ చుట్టూ ప్రదక్షిణ చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోతుంది. తమకు పదోన్నతులు వస్తాయో లేదో అని దళిత మహిళలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు రాజ్యాంగం ప్రకారం మహిళా ఉపాధ్యాయులకు పదోన్నతులు దక్కకపోవడం శోచనీయం. పదోన్నతులు దక్కని వాళ్ళు ఎనిమిది మంది మహిళలు ఉన్నారు. బి. కృష్ణకుమారి, బి.నిర్మల, పి.భాగ్యమ్మ ఎం.మాధవి, ఎం.భాగ్య, మెరిసిలు ఉన్నారు

సమస్య పరిష్కరించి పదోన్నతి కల్పించాలి



బి.కృష్ణకుమారి, ఉపాధ్యాయురాలు

జిల్లా కలెక్టర్ స్పందించి రోస్టర్ పాయింట్ల ఆధారంగా పునర్ విచారణ నిర్వహించి మాకు న్యాయం చేసి పదోన్నతి కల్పించాలి. పదోన్నతి కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నాం. భవిష్యత్తులో పదోన్నతి వస్తుందని నమ్మకం లేదు. ఈ దఫాలోనే పదోన్నతి కల్పించి న్యాయం చేయాలి.

అధికారులపై చర్య తీసుకోవాలి

ఏ.మురళీకృష్ణ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు



రోస్టర్ పాయింట్ల విధానంలో తప్పులు తడకగా నమోదు చేసి దళిత మహిళా ఉపాధ్యాయులకు అన్యాయం చేసిన విద్యాశాఖ అధికారులపై చర్య తీసుకోవాలి. జిల్లా విద్యాశాఖ కార్యాలయ పొరపాటు వల్ల పదోన్నతులలో ఎస్సీ కేటగిరీలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు తీవ్రమైన అన్యాయం జరిగింది. దీనిపై మేము జిల్లా విద్యాశాఖ అధికారికి సరిచేయాలని, ప్రమోషన్ జాబితా వెలువడిన దగ్గర నుండి అనేక సార్లు ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం చేయలేదు. వెంటనే వాటిని సరిచేసి ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలి

'పెద్దవంగర' లో ఎనీ టైం గుడుంబా..!

తెల్లవారుజామున నుంచే.. అర్ధరాత్రి వరకు..

మండలంలో జాడ లేని ఎక్సైజ్ దాడులు..

నిత్యం ఘర్షణలు.. భయభ్రాంతుల్లో ప్రజలు



నవతెలంగాణ-పెద్దవంగర:

పచ్చని పల్లెల్లో నాటు సారా ఏరులై పారుతుంది. గుడుంబా అమ్మకాలు మద్యం అమ్మకానికి ధీటుగా సాగుతున్నాయి. మండలంలో కిరాణ దుకాణం ముసుగులో గుడుంబా విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని చర్చించుకుంటున్నారు. దీనికి తోడు గుడుంబాను అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు అటువైపుగా కన్నెత్తి చూడకుండా, మామూళ్ల మత్తులో చోద్యం చూస్తున్నారు. గుడుంబాకు బానిసలై పేద, మధ్యతరగతి కుటుంబాలు చిన్నభిన్నమవుతున్నాయి. మండలంలో ఎనీ టైం గుడుంబా అందుబాటులో ఉండడంతో తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు మండలంలో గుడుంబా విక్రయాలు జోరుగా కొనసాగుతుంది. గుడుంబా బాబులు అనునిత్యం గుడుంబా సేవించి, గ్రామాల్లో గొడవలకు దిగుతున్నారు. రోజువారీ కూలీలు పనులకు వెళ్లకుండా, ఫుల్ గా తాగి వీధుల వెంట నానా హంగామా చేస్తున్నారు. దీంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఇటీవల మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూం కాలనీ వద్ద ఓ వ్యక్తి పై జరిగిన దాడి తో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

పల్లెల్లో విచ్చలవిడిగా..!

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం గుడుంబాపై ఉక్కుపాదం మోపింది. గుడుంబా తయారీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటుగా వ్యాపారులు, తయారీదారులపై ఎక్సైజ్‌శాఖ పీడీయాక్ట్ నమోదు చేసింది. దీంతో మండలంలో గుడుంబా పూర్తిగా తయారీ బంద్ అయింది. మళ్లీ గత కొంతకాలంగా గ్రామాల్లో గుడుంబా గుప్పుమంటుంది.

గుడుంబాను అరికట్టాలి..

గ్రామాల్లో ఏరులై పారుతున్న గుడుంబాను అరికట్టాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో గుడుంబా తయారీ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామాల్లో పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతూ.. గుడుంబా నియంత్రణకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బేటి బచావో బేటి బడావో.. అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-గంగారం



మండల కేంద్రంలోని గంగారంలో కేజీబీవీ ఏహెచ్ఎస్ బాలికల పాఠశాలలో "జిల్లా మహిళా సాధికారత కేంద్రం" ఆధ్వర్యంలో "బేటి బచావో బేటి బడావో" అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ మాట్లాడుతూ పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. బాల్య వివాహాలు గురించి, పిల్లల అక్రమ రవాణా గురించి తెలిపారు. హెల్ప్ లైన్ నంబర్స్ 1098,181,100,1930 గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ రజిత, ఇతర ఉపాధ్యాయునులు, విద్యార్థులు, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్ అరుణ , రాకేష్ లు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

నవతెలంగాణ-గంగారం



గంగారం మండల కేంద్రంలోని సారా తయారు చేసే విక్రయిస్తున్న పుట్టల భూపతి గ్రామంలో స్థానిక ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో మూకుమ్మడి దాడులు నిర్వహించి 150 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో నాటు సారా తయారు చేయవద్దని హెచ్చరించిన వినకుండా సారాయి తయారు చేస్తే వారి పైన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.